WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 12 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 103
పేజీలు: 08 | వెల: రూ.2:00



## బీఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

### ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): హనుమకొండలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు జీపీ

మిగతా 2 లో..



## భగ్గుమన్న బంగారం ధర

### మేలిమి బంగారం రూ.96,450కు చేరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్11(సాక్ష్యం): బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది.

మిగతా 2 లో..

## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు

- స్థలాన్ని పరిశీలించిన సీఎం తదితరులు
- పూలే జయంతి సందర్భంగా నివాళులు
- అంబర్‌పేట విగ్రహం వద్ద సీఎం, తదితరుల పుష్పాంజలి





హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు

మిగతా 2 లో..

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో

- ఇందుకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధంచేయాలి
- ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో

మిగతా 2 లో..

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి?
- దీనిపై సీబీఐ విచారణ జరగాల్సిందే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో

మిగతా 2 లో..

# మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం
- మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో

మిగతా 2 లో..



# 2036 ఒలంపిక్స్ కోసం భారత్ ఆతిథ్యం

### అభివృద్ధి, వారసత్వం లక్ష్యంగా పయనం

- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

వారణాసి,ఏప్రిల్11(సాక్ష్యం): భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై

మిగతా 3 లో..

## నాంపల్లి ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

### అత్యాచార నిందితుడికి 25 ఏళ్ల జైలు

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): నాంపల్లి లోని పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పుని వెలువరించింది. 2023లో రాజ్‌భవన్ మక్త ప్రాంతంలో మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు శ్రీనివాస్‌కు కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసు తీర్పు ప్రకటనతో బాధిత కుటుంబానికి న్యాయం లభించిందన్న భావన నెలకొంది. 2023లో శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలికను సెల్‌ఫోన్ ఇస్తానని మాయ మాటలతో మభ్యపెట్టి తన ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రాణాలతో బయటపడిన తర్వాత,

మిగతా 3 లో..

## టెట్ షెడ్యూల్ విడుదల

### జూన్ 15నుంచి 30వరకు టెట్ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

## యూపిలో భాకీ వర్షాలతో అతలాకుతలం

- 22మంది మృతి చెందినట్లు వెల్లడి
- సాయం ప్రకటించిన సిఎం యోగి

లక్నో,ఏప్రిల్11(సాక్ష్యం): ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ

మిగతా 3 లో..



# పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కేసీఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు.

మిగతా 3 లో..



# సంపాదకీయం

## కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్‌ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రవదనలకు బీజం పడిందని చెబుతారు. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను వేగంగా అమలు చేసేందుకు ఉపక్రమించాడు. ఆ రోజుల్లోనే హెడ్లీ భారత్‌లో 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమ్మిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు అధికారిక పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమండ్ జోసెఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్‌ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు పైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ట వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించాడు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందించాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపెన్‌హెగెన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరాల్ని అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణ ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహసోపేతమైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణా నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

## ముంబై దాడుల నుంచి తప్పించుకున్నా

### ఆనాటి ఘటనపై పోస్ట్ చేసిన అసోం సిఎం

గౌహతి,ఏప్రిల్11(సాక్ష్యం): ముంబైపేలుళ్ల కేసులోప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా ను భారత్‌కు తీసుకురావడంతో నాటి భయానక పరిస్థితుల్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సైతం ఆ మారణహోమాన్ని తలుచుకున్నారు. ఆ దాడినుంచి తాను తృటిలో తప్పించుకున్నట్లు చెప్పారు. 'ఉగ్రదాడులు జరిగిన రోజే తాను ముంబై తాజ్ హోటల్లో బస చేయాల్సి ఉంది. అయితే, చివరి నిమిషంలో షెడ్యూల్ మారడంతో మరో హోటల్లో దిగాను. దీంతో ఆ దాడి నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడ్డా. ఆ రోజు జరిగిన ఎన్‌ఎస్‌జీ ఆపరేషన్ ఇప్పటికీ నా కళ్ల ముందు మెదులుతోంది. కర్మ సిద్ధాంతం ప్రకారం దాడుల వెనక ఉన్న సూత్రధారులు ఏదో ఒకరోజు శిక్ష ఎదుర్కొక తప్పదని అప్పుడే భావించా. దాడి జరిగిన పదహారేళ్ల తర్వాత నిందితుడిని దేశంలో చూస్తుంటే న్యాయవ్యవస్థపై మరింత విశ్వాసం 'పెరిగింది' అని హిమంత వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా నగరంలో మారణహోమాన్ని సృష్టించారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడులకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో రాణా కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడిపై కేసులు నమోదయ్యాయి. ఇక దాడి జరిగిన ఏడాది తర్వాత అంటే 2009లో షికాగోలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఆయన అమెరికా జైలులోనే శిక్ష అనుభవించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు



మొదటిపేజీ తరువాయి..

ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేజ్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచిత లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐఓ దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ–జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ తాకట్టు పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు– అని స్టాక్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు– అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీబీఐ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి తెలియకుండా బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో



మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు– అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్– చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు– రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ– అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్‌పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ– డెవలప్మెంట్అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమాంతరంగానే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు.

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి



మొదటిపేజీ తరువాయి..

టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు– మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ ఆలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యమిచ్చే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంకులో వివిధ చోట్ల ఐలాండ్లు ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు– అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్లు ఏర్పాటు– చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు– పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటు–లో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు– ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ ఆలం ట్యాంక్ నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు– పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ ఆలం బ్రిడ్జితో పాటు– ఈ ఐలాండ్ జోన్ను ఐకానిక్ ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవలప్మెంట్ ఎ+–లాన్ను దృష్టిలో పెట్టు–కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టు–కునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

### సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఆనాడే 2008 సెన్సస్ రిజర్వేషన్ అమలుతో కొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు–కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీ వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు– చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు– చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## బీఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ కోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

## భగ్గుమన్న బంగారం ధర

మొదటిపేజీ తరువాయి..

సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కుదాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. దాని లాభాలా స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించాడు.ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడంతో పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని విశ్లేషిస్తున్నారు.

## నాంపల్లి ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

తల్లిదండ్రులు వెంటనే నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు విచారణ సమయంలో కోర్టుకు అందిన ఆధారాలు, బాలిక ధైర్యంగా ఇచ్చిన వాంగ్మూలం, వైద్య నివేదికలు అన్ని నిందితుడిపై అభియోగాలను నిరూపించాయి. పోక్సో చట్టం కింద ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రత్యేక కోర్టు, నేరం నిరూపితమైందని తేల్చి, శ్రీనివాస్‌కు 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా, నిందితుడిపై జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుతో మైనర్ బాలికలపై హింసను తట్టుకోలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు ఒక ధైర్యం లభించినట్లయిందని అనేకమంది న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

### ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చాం
### అంబేద్కర్ జయంతి రోజు భూభారతి ప్రజలకు అంకితం
### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

రాజన్నసిరిసిల్ల, ఏప్రిల్11(సాక్ష్యం): ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేద్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు- అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. గత ప్రభుత్వంలోనే ప్రాజెక్టు వాస్తవానికి కూలిపోయిందని తెలిపారు. కానీ అయినా ఉ।శెగశశ రైతులు వర్షాకాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అధికంగా ధాన్యం ఉత్పత్తి చేయగలిగారని గర్వంగా వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా కొన్ని హామీల అమలు ఆలస్యం అవుతున్నా, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం, ప్రతిపక్షాల కుట్రలన్నీ కూడా నిజాయితీతో ఎదుర్కొంటూ, ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న సీతారామ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పోడు భూముల సమస్యను కూడా ఈ ప్రభుత్వం లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులుసు బొంత ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.

## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

### నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం
### జూలై 31వరకు సమర్పించాలని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్11(సాక్ష్యం): వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న 'పద్మ అవార్డులు 2026' కోసం నామినేషన్లు, సిఫార్సుల ప్రక్రియను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ప్రారంభించింది. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు, సిఫార్సులకు ఆఖరి తేదీ జూలై 31 అని, వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ పై ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారని శుక్రవారం విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది. పద్మ అవార్డులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు. ఏటా రిపబ్లిక్ డే ముందు రోజు ప్రకటిస్తుంటారు. అన్ని రంగాలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వర్తక, పరిశ్రమ మొదలైన విభాగాలలో విశిష్ట, అసాధారణ విజయాలకు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తుంటారు. కులం, జాతి, వృత్తి, హోదా లేదా లింగ వివక్ష లేకుండా ప్రజలు అందరూ ఈ అవార్డులకు అర్హులు. అయితే, డాక్టర్లు, సైంటిస్టులు మినహా పిఎస్‌యులలో పని చేస్తున్నవారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు. పద్మ అవార్డులను 'ప్రజల అవార్డులు'గా మార్చేందుకు ప్రభుత్వం నిబద్ధమై ఉందని అధికార ప్రకటన తెలిపింది. అందువల్ల స్వీయ నామినేషన్ సహా నామినేషన్లు, సిఫార్సులు చేయవలసిందిగా పౌరులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నది. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు. ఎస్సిలు, ఎస్టిలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్నవారిలో గుర్తింపునకు నిజంగా అర్హులైన, ఘనత సాధించిన ప్రతిభావంతులను గుర్తించేందుకు పటిష్ఠ కృషి జరుగుతుందని ప్రకటన సూచించింది.

## సంజయ్ రౌత్ ఓ మూర్ఖుడు

### మూర్ఖుడి వ్యాఖ్యలకు స్పందించను
### రాణాపై వ్యాఖ్యలపై ఫడ్నవీస్ ఘాటు సమాధానం

ముంబై,ఏప్రిల్11(సాక్ష్యం): ముంబయి ఉగ్రదాడి కుట్రదారు తహవ్వుర్ రాణాను ఉద్దేశించి శివసే(యూబీటీ) నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఫూల్స్ మాటలకు సమాధానం ఇవ్వనని చెప్పారు. వాళ్లను మాట్లాడు కోనివ్వండని మండిపడ్డారు. రాణా అప్పగింత గురించి మాట్లాడుతూ.. ముంబయి దాడుల వెనుక ఉన్న ప్రధాన సూత్రధారిని ప్రభుత్వం విజయవంతంగా భారతదేశానికి తీసుకువచ్చినందుకు సంతోషంగా ఉంది. అతడు మన న్యాయవ్యవస్థ ఎదుట విచారణ ఎదుర్కోవాల్సి ఉంది. మనం కసబ్‌ను ఉ రితీసినప్పటికీ.. కుట్రదారు పరారీలో ఉండటం బాధించేది. కానీ ఇప్పుడు అతడిని భారత్‌కు తీసుకువచ్చాం. అందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలని ఫడణవీస్ అన్నారు, అయతే అంతకుముందు సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. రాణాను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. బిహార్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి.. ఆ సమయంలో ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుందేమో అని ఆరోపణలు చేశారు. గూఢచర్యం ఆరోపణలపై పాకిస్థాన్‌లో పట్టుబడిన భారతీయుడు కులభూషన్ జాదవ్‌కు ఇప్పటికే పాకిస్థాన్ కోర్టు మరణశిక్ష విధించింది. ఆయన్ను స్వదేశానికి రప్పించాలని ఈ సందర్భంగా రౌత్ డిమాండ్ చేశారు. రాణాను రప్పించడానికి 16 ఏళు సమయం పట్టిందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అతడి అప్పగింత కోసం ప్రయత్నాలు ప్రారంభ మయ్యాయని చెప్పారు. అందుకే రాణాను తీసుకువచ్చిన క్రెడిట్‌ను ఎవరూ తీసుకోవద్దన్నారు. ఈ నేపథ్యంలోనే ఫడణవీస్ స్పందించారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది చివర్లో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఇక, భారత్‌కు తీసుకువచ్చిన తహవ్వుర్‌ను ప్రస్తుతం ఎన్ఐఏ కస్టడీలో ఉంచారు. పాకిస్తాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న, ముంబై ఉగ్రవాద దాడుల్లో ప్రధాన పాత్ర పోషించిన ఉగ్రవాదిని భారత్‌కి తీసుకువచ్చిన భారత ప్రభుత్వాన్ని, ఏజెన్సీలను స్వాగతించాలి. అయితే, బీజేపీ వైఖరి సరైనది కాదు, వారు తహవూర్ రాణాను మరణశిక్ష విధించడానికి లేదా క్రెడిట్ తీసుకోవడానికి తీసుకువచ్చారా..? వారు 'రాణా ఉత్సవం' చేయబోతున్నట్లు- కనిపిస్తోంది. వారు రాణాను రాజకీయం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల ముందు తహవూర్ రాణాని ఉరితీస్తారని మాకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. అయితే, సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. సంజయ్ రౌత్‌ని మూర్ఖుడిగా అభివర్ణించారు. మూర్ఖుడి వ్యాఖ్యలకు తాను స్పందించనని అన్నారు.

## యూపిలో భారీ వర్షాలతో అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఘాజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు-ంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.



## 2036 ఒలంపిక్స్ కోసం భారత్ ఆతిథ్యం




మొదటిపేజీ తరువాయి..

విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.



## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం

మొదటిపేజీ తరువాయి..

లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.



## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

### గౌలిగూడ నుంచి తాడ్‌బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ
### భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరింత కోలాహలం నెలకొననుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్‌పేట రోడ్, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపీరియల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది.

ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ÷-లపై ఓవర్, ప్రకాశ్ నగర్ ÷-లపై ఓవర్, పారడైజ్ ÷-లపై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు- చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

यूनियन बैंक Union Bank of India (A Govt. of India Undertaking)
**చేర్యాల బ్రాంచ్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛన ప్రాయముగా స్వాధీనము చేసుకొని శ్రీ వల్లల ప్రదీప్ కుమార్ తండ్రి వల్లల సీతారాములు (రుణగ్రహీతలు) మరియు శ్రీమతి వల్లల మంజుల (సహ-రుణగ్రహీత)ల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి మొత్తం రూ. 14,57,157.65 (రూపాయలు పద్నాలుగు లక్షల యాభై ఏడు వేల నూట యాభై ఏడు మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) మరియు వడ్డీ మరియు చార్జీలు క్రింద వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై 15.05.2025న విక్రయించబడును. రిజర్వు ధర: రూ. 24,87,900/- మరియు బయానా: రూ. 2,48,790/-.

1. రుణగ్రహీత(లు): శ్రీ మల్లల ప్రదీప్ కుమార్ తండ్రి వల్లల సీతారాములు, చిరునామా: మర్రిముచల్ గ్రా॥, చేర్యాల మం॥, చేర్యాల-506355, సిద్దిపేట, 2. సహ-రుణగ్రహీత: శ్రీమతి వల్లల మంజుల, చిరునామా: మర్రిముచల్ గ్రా॥, చేర్యాల మం॥, చేర్యాల-506355, సిద్దిపేట.

చట్టబద్ధంగా తనఖా పెట్టిన ఆస్తి: జిల్లా రిజిస్ట్రార్ మెదక్, సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్, రెవెన్యూ జిల్లా సిద్దిపేట, సబ్ రిజిస్ట్రార్ చేర్యాల క్రింద, రిజిస్ట్రేషన్ సిద్దిపేట జిల్లా క్రింద, సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మం॥ వద్ద సర్వే నెం. 287/ఎ, 287/సి మరియు 287/డి/1లలో 262.0 చ॥గ॥లు దానికి సమానమైన 219.05 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన మర్రిముచల గ్రా॥, మర్రిముచల ఖాళీ ప్రదేశం యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పుల్ల నర్సయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణం: నక్కల పద్మావతి భవనము, తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: వంగ రాంరెడ్డి గృహము.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారములు: తెలియలేదు.
అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా https://baanknet.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 11.04.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: చేర్యాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద
30/15 రోజుల చట్టబద్ధ అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద పైన తెలిపిన తేదీలలో ఇ-వేలము అమ్మకం నిర్వహణకు సంబంధించి పైన తెలిపిన సదరు రుణము యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లులకు ఇది నోటీసుగా కూడా పరిగణించవలెను.

यूनियन बैंक Union Bank of India (A Govt. of India Undertaking)
**ఎల్లారెడ్డి బ్రాంచ్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్లారెడ్డి బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛన ప్రాయముగా స్వాధీనము చేసుకొని శ్రీ మహమ్మద్ ఇష్తేకర్ అహమ్మద్ తండ్రి లేట్ మహమ్మద్ షమీయుద్దీన్ (రుణగ్రహీతలు) మరియు శ్రీ మహమ్మద్ ముజీబ్ ఉద్దీన్ తండ్రి మహమ్మద్ షమీయుద్దీన్ (కో-ఆబ్లిగెంట్)ల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్లారెడ్డి బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి మొత్తం రూ. 8,62,349.18 (రూపాయలు ఎనిమిది లక్షల అరవై రెండు వేల మూడు వందల నలభై తొమ్మిది మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే)+ వడ్డీ + ఏవైన ఇతర చార్జీలు వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై 15.05.2025న విక్రయించబడును. రిజర్వు ధర: రూ. 14,28,000/- మరియు బయానా: రూ. 1,42,800/-.

1. రుణగ్రహీత(లు): శ్రీ మహమ్మద్ ఇష్తేకర్ అహ్మద్ తండ్రి లేట్ మహమ్మద్ షమీయుద్దీన్, ఇం.నెం. 5-5-62/1, న్యూబాడి ఎల్లారెడ్డి, నిజామాబాద్, ఎల్లారెడ్డి-503132, జిల్లా నిజామాబాద్, తెలంగాణ. 2. కో-ఆబ్లిగెంట్: శ్రీ మహమ్మద్ ముజీబ్ ఉద్దీన్ తండ్రి మహమ్మద్ షమీయుద్దీన్, ఇం.నెం. 5-5-62/2, ఎల్లారెడ్డి-503122, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ.

చట్టబద్ధంగా తనఖా పెట్టిన ఆస్తి:
ఎల్లారెడ్డి, న్యూ అబాడి వద్ద సర్వే నెం. 527లో ప్లాట్ ఏరియా 1480 చ॥అ॥లు దానికి సమానమైన 154.44 చ॥గ॥లు, 1180 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసినివాస గృహము జి.పి.నెం. 5-5-62/1 యావదాస్తి.
ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: మహమ్మద్ ముజీబ్‌యుద్దీన్ గృహము, దక్షిణం: షేక్ మొహియుద్దీన్ గృహము, తూర్పు: జిపి రోడ్డు, పడమర: దాత గృహము. రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, సబ్ జిల్లా ఎల్లారెడ్డి జెడ్‌పి, నిజామాబాద్ ఎంపిపి. ఆర్.సి. & ఆర్.ఎం. ఎల్లారెడ్డి మరియు జి.పి. ఎల్లారెడ్డి ఎంఐ.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారములు: తెలియలేదు.
అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా https://baanknet.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 11.04.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఎల్లారెడ్డి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద
30/15 రోజుల చట్టబద్ధ అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద పైన తెలిపిన తేదీలలో ఇ-వేలము అమ్మకం నిర్వహణకు సంబంధించి పైన తెలిపిన సదరు రుణము యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లులకు ఇది నోటీసుగా కూడా పరిగణించవలెను.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710

**సింబాలిక్ పొజిషన్ నోటీసు**

దిగువ సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది, దాని ఇన్‌కార్పొరేషన్ తేది. 30-11-2022) ప్రకారం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (చెప్పబడిన నియమాలు)లోని రూల్ 3తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి క్రింద ఇవ్వబడిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఈ చట్టంలోని సెక్షన్ 13(4) మరియు నిబంధనలలోని నియమం 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి అమౌంట్ |
|---|---|
| 1) చిన్న కొండ రెడ్డి గంగవరపు S/o వీరారెడ్డి , వయస్సు: 42 సంవత్సరాలు, occu: శ్రీ వెంకటేశ్వర రైస్ ట్రేడర్స్, R/o: H.no.12-352/2 , అయ్యప్ప నగర్, మధిర, ఖమ్మం సెల్:9963852609. 2) గంగవరపు రామలక్ష్మి W/o చిన్న కొండ రెడ్డి, వయస్సు: 35 సంవత్సరాలు , R/o: H.no.12-352/2, అయ్యప్ప నగర్, మధిర , ఖమ్మం సెల్: 8247541642. 3) తాడి రమేష్ రెడ్డి S/o జగన్నాథ రెడ్డి, వయస్సు: 39 సంవత్సరాలు, occu: వ్యాపారం, R/o: H.no.12-204/1, లడకా బజార్, మధిర , ఖమ్మం సెల్:9491946666. | రూ.15572348/- (రూపాయలు ఒక కోటి యాభై ఐదు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల నలభై ఎనిమిది మాత్రమే) |

MDHR1TF2103060003 - స్థిరాస్తి యొక్క వివరణ:
ప్రాపర్టీ హోల్డర్ పేరు: చిన్న కొండా రెడ్డి గంగవరపు డాక్యుమెంట్ నం: 751/2021
ఐటమ్ నం.I: ఖమ్మం జిల్లా మధిర గ్రామం మరియు మండలం వద్ద Sy.no.15/a/3 లో 460 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ నెం.04, సరిహద్దులు: తూర్పు వైపు: విక్రేత భూమి, పశ్చిమం వైపు: 24 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రహదారి, ఉత్తరం వైపు: ప్లాట్ నెం.03, దక్షిణం వైపు: ప్లాట్ నెం.05.
ఐటమ్ నం.II: ఖమ్మం జిల్లా మధిర గ్రామం మరియు మండలం వద్ద Sy.no.171/aa నుండి ఖాళీగా ఉన్న స్థలం Ac.1 03 గుంటలలో 1745.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. తూర్పు వైపు: కోమటి రంగయ్య భూమి, పశ్చిమం వైపు: విక్రేత గంగవరపు రామలక్ష్మికి విక్రయించిన భూమి, ఉత్తరం వైపు: గడ్డమనుగు సాయిబాబు మరియు ఇతరుల స్థలం, దక్షిణం వైపు: ఇతరుల స్థలం మరియు మార్తా అప్పారావు భూమి.
ఐటమ్ నం.III: షెడ్యూల్ A: ఖమ్మం జిల్లాలోని మధిర గ్రామం మరియు మండలంలో ఓపెన్ ప్లాట్ నెం.49లో 226.6 చదరపు గజాల విస్తీర్ణంలో A.c.1-07 Gts మరియు Sy.no.1 62/a, A.c.0-22 Gts మరియు Sy.no.162/aa, A.c.2.06 Gts లో మొత్తం A.c.3-35 Gts విస్తీర్ణంలో ఉంది. తూర్పు వైపు: 20 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రహదారి, పశ్చిమం వైపు: ఇతరుల ప్లాట్లు, ఉత్తరం వైపు: ప్లాట్ నెం.48, దక్షిణం వైపు: ప్లాట్ నెం.50.
షెడ్యూల్ బి: ఖమ్మం జిల్లా మధిర గ్రామం మరియు మండలం వద్ద ఓపెన్ ప్లాట్ నం.60 సర్వే నం. 162/aలోని విస్తీర్ణం 174.22 చ.గజాలు ఎ.1-07 గుంటలు, సర్వే నం.162/aa లో ఎ.0-22 గుంటలు, సర్వే నం.163లో ఎ. 2.06 గుంటలు. మొత్తం విస్తీర్ణం ఎ. 3-35 గుంటలు సరిహద్దుగా: తూర్పు వైపు ప్లాట్ నెం.1 స్థలం, పశ్చిమం వైపు: 20 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రహదారి, ఉత్తరం వైపు: ప్లాట్ నెం.61 స్థలం, దక్షిణం వైపు: ప్లాట్ నెం.59 స్థలం.
ఐటమ్ నం.-IV: ఖమ్మం జిల్లా మధిర గ్రామం మరియు మండలం వద్ద ఉన్న 1120 చదరపు గజాల విస్తీర్ణంలో 86.67 చదరపు గజాల ఖాళీ స్థలం. సరిహద్దుగా తూర్పు వైపు : దరఖాస్తుదారు స్థలం గంగవరపు చిన్న కొండ రెడ్డి పడమర వైపు: విక్రేత గంగవరపు రామలక్ష్మి స్థలం, ఉత్తరం వైపు: గడ్డమనుగు సాయిబాబు భూమి దక్షిణం వైపు: రోడ్డు.

పైన పేర్కొన్న స్థిరాస్తిని SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన సింబాలిక్ స్వాధీనంలో ఉన్నారని మరియు రుణగ్రహీతలు లేదా ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు అందిన తర్వాత, SFL యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో సూచించబడిన పైన పేర్కొన్న ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని/పరాయీకరణ చేయరాదని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజలను హెచ్చరించడం జరుగుతుంది.

ప్రదేశం: మధిర, తేది: 11-04-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ హెచ్చరిస్తోంది.

NEOGROWTH Lending simplified. Growth amplified.
**M/S నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059, టె: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

**స్వాధీనతా నోటీసు - (స్థిరాస్తి కోసం) రూల్ 8-(1)**

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 కింద M/s నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు పైన పేర్కొన్న నిబంధనలలోని నిబంధన 8తో పాటు ఇవ్వబడిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా M/s నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.
చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు రుణగ్రహీత యొక్క దృష్టికి తేవడం జరిగింది, రుణగ్రహీత "M/s నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" యొక్క బకాయిలను అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా క్లియర్ చేస్తే, సెక్యూర్డ్ ఆస్తులను "M/s నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" విక్రయించదు లేదా బదిలీ చేయదు మరియు సెక్యూర్డ్ ఆస్తుల బదిలీ లేదా అమ్మకం కోసం తదుపరి చర్య తీసుకోబడదు.

| రుణగ్రహీత/గ్యారంటర్/ తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ (స్థిరాస్తి) | మొత్తం బకాయిలు | డిమాండ్ నోటీసు తేది / స్వాధీనం తేది |
|---|---|---|---|
| 1. శ్రీ కనకదుర్గ ఎంటర్‌ప్రైజెస్, 2. పుడుత శ్రీధర్ | తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మునిసిపాలిటీ కింద, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, వనస్థలిపురం, హైదరాబాద్ - 501510 రాగన్నగూడ H/0 తుర్కయాంజల్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, గణేష్ నగర్ ఫేజ్-III, సర్వే నెం.285, 282, 285, 286, 299 మరియు 300 వద్ద, ప్లాట్ నెం.70లో కొత్తగా నిర్మించిన ఇంటి మొత్తం భాగం మరియు పార్శిల్ ఉత్తర భాగం 89 చదరపు గజాలు, మరియు ప్లాట్ నెం.71 దక్షిణ భాగం 55.5 చదరపు గజాలు, మొత్తం 144.5 చదరపు గజాలు లేదా 120.81 చదరపు గజాలకు సమానం. 810 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో, మరియు 810 చదరపు అడుగుల విస్తీర్ణంలో, మొదటి అంతస్తులో, మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.54 మరియు 55, పడమర: 30' వైడ్ రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం. 71 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.70 దక్షిణ భాగం. | రూ. 80,63,838.52/- (ఎనభై లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మరియు యాభై రెండు పైసలు మాత్రమే) | 21-01-2025 / 09.04.2025 |

మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారి టైమ్స్ స్క్వేర్, టవర్ E, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి తూర్పు 400059 వద్ద ఉన్న రిజిస్టర్డ్ కార్యాలయంలో సంప్రదించండి. M: +91 98733 36874 । వెబ్‌సైట్: www.neogrowth.in

తేది: 12.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని బలంగా క్షేత్రస్థాయిలో తీసుకొని వెళ్ళాలి

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్)**
జై బాపు, జై భీమ్, జై సాంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలినీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మండల ఇంచార్జి పూజారి సురేంద్ర బాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా



వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్ ,మాజీ జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ, ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, గంపల శివ .కట్కూరి రాధిక, గికురు భాగ్య, గడ్డల నవీన్, ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ లేకుండానే లోన్లు మంజూరు చేయాలి

### పొంగులేటికి వినతి పత్రం అందజేసిన వేర్పుల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 11 ,(సాక్ష్యం న్యూస్ ),
రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా బ్యాంక్ లింకేజీ లేకుండానే లోన్లు మంజూరు చేయాలని మణుగూరు మాల మహానాడు అధ్యక్షులు వేర్పుల



నరేష్ అన్నారు. శుక్రవారం పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం ,రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూరాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీలకు బ్యాంకు లింకేజీ లేకుండానే లోన్లు మంజూరీ చేయాలన్నారు .ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళితులకు అందని ద్రాక్ష లాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా బ్యాంకు లింకేజీలు పెట్టడం వలన ఆర్థికంగా వెనుకబడి ఉన్నటువంటి దళిత కుటుంబాలకు లోన్లు వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ పార్టీ దళిత బంధు పేరుతో పార్టీ కార్యకర్తలకు దక్కాయని అలాంటి పరిస్థితి ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీలో జరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో మండలంలో వందలాదిమంది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లకు దరఖాస్తు చేసుకున్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు బ్యాంకు లింకేజీల వలన దరఖాస్తు చేసుకున్నటువంటి యువతీ యువకులకు వివిధ బ్యాంకు మేనేజర్లు ఎంప్లాయి సూర్టీలు కావాలని ఒత్తిడీలు చేయడంవలన ఉపాధి లేక నిరుద్యోగ యువతీ యువకులు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గత పరిస్థితులు పునరావృతం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా బ్యాంకు లింకేజీలు లేకుండానే బేషరతుగా లోన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం

దేవరకొండ: ఏప్రిల్ 11 (సాక్ష్యం):
దేవరకొండ పట్టణంలోని విష్ణు ఫంక్షన్ హాల్ లో ఐసిడిఎస్ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పోషణ అభియాన్" కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి



ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... పోషణ అభియాన్ యొక్క ముఖ్య దృష్టి యుక్త వయసులో ఉన్న బాలికలు,గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 0-6 సంవత్సరాల వయసు ఉన్న పిల్లల పోషకాహార స్థితి పై దృష్టి పెట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత, బరువు పెరిగేలా ఈ పథకం కృషి చేస్తుంది అని అన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులపై ఈ పథకం దృష్టి సారిస్తుంది అని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. పోషకాహార లోపాలను అధిగమించడానికి అంగన్వాడి వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్ రావు, ఆర్డీవో రమణా రెడ్డి, డాక్టర్ విజయ, పి ఓ డి టి డి కృష్ణా కుమారి, సి ఆర్ డీ శ్రీదేవి, ఎం డి ఆర్ షాలిని, సిడిఆర్ శైలి, సూపరిడెంట్ ఏరియా ఆసుపత్రి రవి ప్రకాష్, ఎం ఓ నాంపల్లి భవాని సాగర్, డిపిఓశంకర్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబర్బన్ నెట్‌వర్క్‌లో మెరుగైన సేవలను పెంచడానికి భారతీయ రైల్వేలు సిద్ధం

ముంబై, సాక్ష్యం:
ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో, మహారాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ మరియు గౌరవ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సంయుక్తంగా మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ మహారాష్ట్ర అంతటా రైల్వే మౌలిక సదుపాయాలలో పరివర్తన పురోగతిని హైలైట్ చేశారు. "మెరుగైన మౌలిక సదుపాయాలు, మెరుగైన సాంకేతికత, మెరుగైన రైళ్లు" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమం, ముంబై సబర్బన్ రైల్వే నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించి, ఆధునీకరణ, మెరుగైన ప్రయాణికుల అనుభవం మరియు మెరుగైన ప్రాంతీయ అనుసంధానం పట్ల భారతీయ రైల్వేల నిబద్ధతను నొక్కి చెప్పింది. గౌరవ మంత్రి సబర్బన్ సేవలను పెంచడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి మూలస్తంభమని నొక్కి చెప్పారు. దాదాపు ₹17,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 300 కిలోమీటర్లకు పైగా నూతన లైన్లను కవర్ చేస్తూ, ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు ఇప్పటికే ఉన్న లైన్లలో రద్దీని తగ్గించడం, సర్వీస్ ఫ్రీక్వెన్సీని మెరుగుపరచడం మరియు ముంబై సబర్బన్ ప్రయాణికుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. గౌరవ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ త్వరలో కవచ్ 5.0 ప్రారంభమవుతుందని ప్రకటించారు. ఇది సబర్బన్ విభాగానికి అనుగుణంగా రూపొందించబడిన ఒక అత్యాధునిక భద్రత మరియు సిగ్నలింగ్ వ్యవస్థ. కవచ్ 5.0 మొదలైన వాటిలో ప్రయాణించే ప్రయాణికుల కోసం ఎం.ఎం.ఆర్ ప్రాంతం అంతటా ప్రజా రవాణాను మార్చడానికి రూపొందించబడిన ఒకే ఇంటిగ్రేటెడ్ కార్డ్ అని వివరించారు. ఈ మౌలిక సదుపాయాలు, సాంకేతికత మరియు రోలింగ్ స్టాక్ డబ్లింగ్ ప్రాజెక్టు మంజూరుపై క్యాబినెట్ నిర్ణయం గురించి ప్రకటన చేయడం విశేషం . ఈ కీలక ప్రాజెక్ట్ విదర్భ మరియు మరాఠ్వాడాలను కలుపుతుంది, రద్దీని తగ్గిస్తుంది మరియు ప్రయాణీకుల మరియు సరుకు రవాణాను



ఇంటర్-రైలు అవరోధాన్ని గణనీయంగా తగ్గిస్తూ మరిన్ని రైళ్లను సురక్షితంగా మరియు సమర్థవంతంగా నడపడానికి వీలు కల్పిస్తుందని తెలియజేశారు. ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంచే దిశగా, త్వరలో 238 కొత్త ఎయిర్ కండిషన్డ్ సబర్బన్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ముంబై ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, మరింత సౌకర్యవంతమైన మరియు నమ్మదగిన ప్రయాణ అనుభవాన్ని హామీ ఇస్తూ ఈ రేక్‌లను ప్రత్యేకంగా రూపొందించారు. గౌరవ ముఖ్యమంత్రి ముంబై వన్ కార్డ్ త్వరలో ప్రారంభించబడుతుందని, ఇది సబర్బన్ రైళ్లు, మెట్రో రైళ్లు, మోనో-రైలు, బెస్ట్ బస్సులు పురోగతులు కలిసి సబర్బన్ సేవల సంఖ్యను పెంచుతాయని, లక్షలాది మంది ముంబైవాసులకు రోజువారీ మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తాయని భావించడమైనది. సృజనాత్మక రంగంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన మొదటి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ ముంబైలో ఏర్పాటు కానుంది మరియు ఇది భారతీయ సృజనాత్మక పరిశ్రమను ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చడానికి పరివర్తన కలిగిస్తుంది. ఈ మీడియా సమావేశం సందర్భంగా 4,819 కోట్ల రూపాయల పెట్టుబడితో 240 కి.మీ వ్యూహాత్మక కారిడార్ అయిన గోండియా - బల్హార్షా రైల్వే లైన్ వేగవంతం చేస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లతో మహారాష్ట్ర రైలు సంబంధాలను బలోపేతం చేస్తూ, ప్రాంతీయ వాణిజ్యం మరియు ఏకీకరణను పెంచుతుంది. వీటితోపాటు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మహారాష్ట్ర వ్యాప్తంగా 132 స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నారు. ఈ చొరవ కింద దేశవ్యాప్తంగా ఉన్న 1,300 స్టేషన్లలో, చాలా వరకు పూర్తి దశకు చేరుకున్నాయి, మరికొన్నింటిలో గణనీయమైన పురోగతి నమోదైంది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు, ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు మరియు పెద్ద ఎత్తున స్టేషన్ పునరాభివృద్ధి పనులతో పాటు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు మహారాష్ట్రలో రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. భారతీయ రైల్వేలు రాష్ట్రంలో ₹1,73,804 కోట్ల విలువైన పెట్టుబడిని పెట్టాయి, ఇది జాతీయ రైలు నెట్‌వర్క్‌లో మహారాష్ట్ర యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను మరియు దాని భవిష్యత్తు వృద్ధి పథాన్ని నొక్కి చెబుతుంది.
ఈ సంవత్సరం మే నెలలో గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించనున్న డబ్ల్యు.ఎ.వి.ఎస్.(వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (డబ్ల్యు.ఎ.వి.ఎస్) సన్నాహాల ప్రాముఖ్యతను గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేశారు.
మహారాష్ట్రకు భారత రైల్వేలు రికార్డు స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు, గోండియా - బల్లార్షా స్టేషన్ల మధ్య రైల్వే లైన్‌ను రెట్టింపు చేయడం ద్వారా ఈ ప్రాంతానికి ప్రయోజనాలు చేకూరనున్నాయి.
త్వరలో ఐఆర్‌సిటిసి ద్వారా ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు గ్లోరియస్ మరాఠా టూర్ రైలును నడుపుతున్నట్లు ప్రకటించారు.
భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా 10 రోజుల ప్రయాణంలో మహారాష్ట్రలోని ఇతర సాంస్కృతిక మరియు తీర్థయాత్ర గమ్యస్థానాలతో పాటు ఛత్రపతి శివాజీ మహారాజ్ అద్భుతమైన చరిత్ర మరియు గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక క్యూరేటెడ్ టూర్ను అందించనున్నారు .

## నిరుపేదలందరికీ ఆహారభద్రత కల్పించేందుకే సన్న బియ్యం పంపిణీ

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తిస్థాయిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలో పర్యటించిన ఆయన బొజ్జవారి గుంపు కూనవరం రోడ్డులోని ఎస్ టి కోయ తెగకు చెందిన వంక శివలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసిభోజనం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివ తన ఇంట్లో భోజనానికి రావడంతో ఆ కుటుంబానికి ల,ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేవని అన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులను అభినందించారు. నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన




వస్తుందని, చరిత్రరాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. అనంతరం వంక శివలక్ష్మి తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని దృష్టికి తీసుకురాగా వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్ ,ఇతర శాఖల అధికారులు ,సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## సమాన హక్కులు కల్పించాలని గళమెత్తిన యుగపురుషుడు: పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
అంటరానితనం కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సమాజంలో సగభాగమైన సమాన హక్కులు కల్పించాలని గలమెత్తిన యుగపురుషుడు మహాత్మ జ్యోతిరావు పూలే అనీ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, రెవెన్యూ సందర్భంగా తాళ్లగొమ్మూరు దగ్గరలోని ముత్యాలమ్మ తల్లి దేవస్థానమును సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశ్వాపురం మండలం సీతారాంపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి బిజీ కొత్తూరు గ్రామం వరకు సుమారు రూ మీ63 లక్షల అంచనా వ్యయంతో ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు



సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు .శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజానికి చేసిన సేవని చదువు పట్ల పేదవాళ్లకు, ఆడబిడ్డలకి ఎంత ప్రాముఖ్యత ఉందో తెలియజేశారన్నారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి బూర్గంపహాడు మండలంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి జడ్పీ రోడ్డు వరకు గౌతమ్ పూర్ నుండి సోంపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ.90 లక్షల వ్యయంతో సిఆర్ఆర్ ప్లాన్ నిధులనుండి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పనులకు, మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులను రూ.నాలుగు కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం పనులకు, కుర్నం వారి గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగ్గారం గ్రామం వరకు సుమారుబిరూ .కోటి 92 లక్షల అంచనా వ్యయంతో సి ఆర్ ఆర్ ప్లాన్ నిధులతో బీటీ రోడ్డు పనుల నిర్మాణం రూ.ఒక కోటి 92 లక్షల వ్యయంతో గొల్ల కొత్తూరు కాలనీ హైలైవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను, రూ.ఒక కోటి 50 లక్షల వ్యయంతో రామానుజ వరము నుండి పగిడేరు రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు, పుప్పాక బ్రిడ్జి నుండి పోతిరెడ్డిపల్లి వరకు రూ. 96 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం పనులకు, పోతిరెడ్డి పల్లె నుండి క్రింది గుంపు వరకు రూ.80 లక్షల వ్యయంతో బీచ్ రోడ్డు నిర్మాణం పనులకు, మల్లారం నుండి వెంకటేశ్వరపురం వరకు రూ. కోటి 44 లక్షల వ్యయంతో బీటి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎక్స్ వి ఎఫ్ సి గ్రాంట్ నిధులతో రూ.ఒక కోటి 56 లక్షల వ్యయంతో పినపాకలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలోని నిరుపేదలైన కుటుంబాలకు విద్యా, వైద్యం గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కొరకే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. యువతి యువకులకు, మహిళలకు, సన్న కారు రైతుల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,విద్యా పరంగా ఎంతో శ్రద్ధ చూపి ప్రతి నియోజకవర్గంలో 3500 మంది పిల్లలు చదువుకునే విధంగా రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు.రాష్ట్రం మొత్తానికి రూ.11600 కోట్లు మంజూరు చేశారన్నారు. పినపాక మండలంలోనీ చుట్టుపక్కల ఉన్న నిరుపేదలైన కుటుంబాలకు డాక్టర్లు వారికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి ,తగినన్ని మందులు అందజేయాలన్నారు మీఏజెన్సీ గ్రామాలలో పనిచేసే వైద్య సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు , పాల్గొన్నారు.

## వంక శివలక్ష్మి కుటుంబ సభ్యులతో భోజనం చేసిన పొంగులేటి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 11 ,(సాక్ష్యం న్యూస్)
మణుగూరు మండలం కూనవరం గ్రామంలో సన్న బియ్యం పథకం





లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భోజనం చేశారు. శుక్రవారం పినపాక నియోజకవర్గం మణుగూరు మండ లంలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకం వలన సంపన్నులతో పాటు నిరుపేదలు కూడా సన్న బియ్యంతో భోజనం చేస్తారని అన్నార కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రైతులను, పేద ప్రజలను కాపాడుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలియజే శారు. అనంతరం వంక శివ లక్ష్మి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేసి , కృతజ్ఞతలు,తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ ,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ , భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య , ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రభుత్వఅధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు,, మణుగూరు మహిళ అధ్యక్షురాలు సౌజన్య , మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సాంఘీక సమానత్వ సాధనే నిజమైన నివాళి ..

### సీ అండ్ ఎండి బలరాం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 11 ,(సాక్ష్యం న్యూస్)
సాంఘిక సమానత్వ సాధనే మహాత్మ జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అని సింగరేణి సంస్థ చైర్మన్ సి అండ్ ఎం డి ఎన్. బలరాం అన్నారు .శుక్రవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో ఆయన జయంతి



సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావు పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే ల నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. 150 సంవత్సరాలకు పూర్వమే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరఫున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి పూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధి డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ , సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఆధ్వర్యంలోమహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి

దేవరకొండ: ఏప్రిల్ 11 (సాక్ష్యం)

లిదేవరకొండ మండల కేంద్రంలో ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా దేవరకొండ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వస్కుల కృష్ణయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే సుమారు 175 సంవత్సరాల క్రితమే ఆయన సతీమణి సావిత్రిబాయిపూలే తో కలిసి బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మహిళల అభివృద్ధి కోసం



పాఠశాలలు స్థాపించి సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలుగ చేసి అనేక మందికి విద్యనందిచిన ఘనత ఆయనది అన్నారు. విద్య ఉంటేనే అణగారిన వర్గాలు, మహిళలు అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతోనే విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన మహానుభావుడు. అంటరాని తనం నిర్మూలన కోసం, వితంతు వివాహాలు, బడుగు, బలహీన వర్గాల సంస్కరణల కోసం నిత్యం కృషి చేసిన మహాత్ముడు అన్నారు. వారి ఆశయబాటలోనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించి బడుగు, బలహీన వర్గాల, దళిత వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు ఎన్టీఆర్ . అడుగుజాడల్లోనే చంద్ర బాబు నాయుడు కూడా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను, చందంపేట మండల అధ్యక్షుడు చిలుకూరి బ్రహ్మచారి, గార్లపాటి కృష్ణ , పీఏ పల్లి మండల అధ్యక్షుడు సీత సీతారాముల యాదవ్, నేరడు గొమ్ము సీనియర్ నాయకులు బోడ ధనయ్య యాదవ్ .దొడ్డి శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు జగన్ , పిట్టల జీడయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి: నకిరేకంటి సునీత

చిట్యాల ఏప్రిల్ 11(సాక్ష్యం):

పోషక విలువలు ఉన్నటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ నకిరేకంటి సునీత అన్నారు. చిట్యాల





మండలము ఉరుమడ్ల,తాళ్ల వెల్లంల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ హాజరై ఆమె మాట్లాడుతూ మొదటి 1000 రోజులు పిల్లలు ఎదుగుదలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో ఏ కాలంలో దొరికే ఆహార పదార్థాలు ఆ కాలంలో తీసుకోవాలని ఎక్కువ ప్రోటీన్స్ మినరల్ విటమిన్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని స్థానికంగా దొరికే కూరగాయలు ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఉపేందర్,ఏఎన్ఎం స్వరాజ్యం,శైలజ,పద్మ,అంగన్వాడీ టీచర్లు పి అంజమ్మ,జి లలితజి ధనమ్మ, కే ధనలక్ష్మి,ఆశ వర్కర్లు పద్మ,నర్మదా,కే రేణుక,గర్భవతులు, బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

చిట్యాల, ఏప్రిల్ 11(సాక్ష్యం):

చిట్యాల మండలం సుంకనపల్లి, ఏపూర్ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి



దయాకర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ రైతు పండించిన పంట ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,సుంకేనపల్లి గ్రామశాఖ అధ్యక్షడు యకారి లింగస్వామి,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ ఆవుల నాగరాజు,సింగల్ విండో డైరెక్టర్ కక్కిరేణి రాములు,బస్సు నర్సింహా,యకారి మారయ్య కక్కిరేణి లింగయ్య,పంతంగి నాగవ చారి సోమలింగం,రాంచంద్రం కక్కిరేణి బొందయ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## పినపాక నియోజకవర్గానికి 3,500 ఇండ్లు.: మణుగూరులో పర్యటించిన పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్11, (సాక్ష్యం న్యూస్),

పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. అనంతరం ప్రజా భవన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. 15 నెలల్లో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడికి అందే విధంగా ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది అన్నారు.ప్రతి పేదవానికి ఇందిరమ్మ ప్రభుత్వ సహాయం లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామని, పేదవాళ్లే కావచ్చు ధనికులు కావచ్చు రూ.పది లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య కార్డు ద్వారా




ఉచితంగా వైద్య సదుపాయం ,రూ.500 లకే ఉచిత గ్యాస్ పథకం అందించడం జరుగుతుందన్నారు .రాజీవ్ యువ వికాస కార్యక్రమం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నిరుద్యోగ యువకులకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు అందించే కార్యక్రమాన్ని ఈనెల 14 తేదీ అంబేద్కర్ జయంతి రోజు ప్రారంభిస్తున్నామని, ప్రతి పేద కుటుంబాలు తృప్తిగా సన్న బియ్యం తోటే భోజనాలు చేయాలని ఉగాది పండుగ రోజున ఈ బహుత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము వస్తే రైతులను రాజుని చేస్తామని వాగ్దానం చేశామని, అన్నమాట ప్రకారం రూ.2 లక్షల వరకు రైతన్నలకు రుణమాఫీ చేశామని రూ. 25 లక్షల 65 వేల మందికి రూ.687 కోట్లని రైతు రుణమాఫీ చేసి సన్న వడ్లు పండించే రైతన్నలకు ఎకరానికి రూ.500 లు బోనస్ ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వంకు దక్కుతుందన్నారు. త్వరలో పినపాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఎప్పటినుండో పరిష్కరించకుండా ఉన్న పులుసు బొంత ప్రాజెక్టును రాబోయే కొద్ది నెలల లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపనచేసుకోబోతున్నామని తెలిపారు. ఈనెల 14 న అంబేద్కర్ జయంతి రోజు సీఎం రేవంత్ రెడ్డి శిల్పారామంలో సాయంత్రం ఐదు గంటలకి భూభారత చట్టాన్ని ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోనీ మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నామన్నారు.ప్రభుత్వంపై ఎంతమంది, ఎన్ని శక్తులు, కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ ,కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## దేశానికి అక్షర జ్ఞానాన్ని అందించి సమత మమతల్ని పంచిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకలు

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):

దేశానికి అక్షర జ్ఞానాన్ని అందించి సమత మమతల్ని పంచిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ఇర్సవడ్ల వెంకన్న. గుడ్ల దేవేందర్. అన్నారు. ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు. బ్రెడ్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇర్సవడ్ల వెంకన్న. ఎండి అయుబ్. గుడ్ల దేవేందర్. లు మాట్లాడుతూ భారత సామాజిక విప్లవకారుడు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీరాశాలి. సంఘసంస్కర్తగా రచయితగా అనగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం, స్త్రీ విద్యావ్యాప్తి కోసం 58 పాఠశాలలు స్థాపించి అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అందరూ మంచిగా బతకాలని ఈ దేశ దళిత బహుజనులకు చదువు చెప్పి అక్షరాలు నేర్పించి "మహాత్మా" అనే బిరుదు పొందిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు



పూలే అన్నారు. కష్టాలకు అవమానాలకు భయపడకుండా 1873 "సత్యశోధక సమాజాన్ని" స్థాపించి బడుగు బలహీన వర్గాల మహిళా అభ్యున్నతి కోసం తన జీవితాంతం పాటుపడ్డారు. ఈ దేశానికి అక్షర జ్ఞానాన్ని అందించి సమత మమతల్ని పంచిన మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన 198 వ జయంతి సందర్భంగా యావత్ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రెసిడెంట్ జయరామ్ రెడ్డి ,కన్నాయిగూడెం మండల ప్రెసిడెంట్ అఫ్సర్ పాషా, వెంకటాపురం మండల ప్రెసిడెంట్ హుస్సేన్ గారు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మాజీ జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ, ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల ఇంచార్జ్ పూజారి సురేందర్, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ ఎండి ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, గంపల శివ. కట్కూరి రాధిక, గికురు భాగ్య, గడ్డల నవీన్, మురుకుంట్ల నరేందర్, నాలుగు మండలాల సీనియర్ నాయకులు, నాలుగు మండలాల యువజన నాయకులు,నాలుగు మండల గ్రామ అధ్యక్షులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ జి శతజయంతి ఉత్సవాలలో చలో బస్తీ కార్యక్రమం

చిట్యాల ఏప్రిల్ 11(సాక్ష్యం):

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెంలో చిట్యాల





బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం అటల్ జీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గాం చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా స్థానిక మహాలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రపరచి అనంతరం స్థానిక చెరువులో కంపచెట్లను తొలగించడం జరిగింధి. పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు పల్లె వెంకన్న చికలంమెట్ల అశోక్ జయారపు రామకృష్ణ బూత్ అధ్యక్షులు దామరోజు నాగరాజు కందాటి చంద్రారెడ్డి పాలకూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తైలం బాలకృష్ణను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**75 సంవత్సరాల వయసులో కూడా ప్రజా సేవ**

**చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం**

**సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యదర్శి నాగభూషణం**

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్ 11:

మండు వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తైలం బాలకృష్ణను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం అన్నారు.

తైలం బాలకృష్ణ ఉద్యోగరీత్యా ఏపీసీపీడీసీఎల్ లో జూనియర్ అకౌంట్స్ అధికారిగా పనిచేసి రిటైర్మెంట్ తీసుకున్న వెంటనే సేవా కార్యక్రమాలు ప్రారంభించారని ఆయన కొనియాడారు. నేటి సమాజం లో ఉద్యోగరీత్యా రిటైర్మెంట్ అయ్యాను నాకేంటి అనుకునే వారే ఎక్కువగా ఉన్నారని ,కానీ తైలం బాలకృష్ణ రిటైర్మెంట్ అయినా కూడా






ప్రజాసేవ వైపే మొగ్గు చూపారని తెలిపారు. ఆయనను ఆయన చేసే సేవలను ఎంతోమంది ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనివాస కాలనీ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు తైలం బాలకృష్ణ ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. రహదారి వెంబడి వెళ్ళే వాహనదారులు, పాదచారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 14 సంవత్సరాలుగా ప్రతి ఏటా చలివేంద్రం పెట్టి, రెండు నెలల పాటు కొత్త కుండలలో స్వచ్ఛమైన చల్లని నీటితో చలివేంద్రం నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రజలు, పాదచారులు, వాహనదారులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, అనంతరెడ్డి, సురేష్ బాబు, రాములు,మనోహర్ రావు, కోటేశ్వర్ రెడ్డి, రాజసింహుడు, తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### గత 15 ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం అయ్యప్ప జన్మదినం రోజున అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనలు

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)

అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని మణికంఠ స్టోరి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మణికంఠ స్టోర్స్ నిర్వాహకులు అరవపల్లి మణి నాగేందర్ మాట్లాడుతూ... హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గత 23 సంవత్సరాలుగా పట్టణంలో షాప్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో గత 15 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం





అయ్యప్పస్వామి జన్మదినోత్సవం రోజు సుమారు వెయ్యి మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నట్టుగా తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మణికంఠ స్టోర్స్ ను పట్టణ ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి మణి నాగేందర్, శ్రీదేవి, కూతురు రాగమాలిక, వంగవీటి గురునాథం, నల్లపాటి శ్రీను, తాళ్లూరు వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్ ,కందిబండ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు కందిబండ నాగేశ్వరరావు, బోనగిరి నాగేశ్వరరావు, అర్వపల్లి నాగేశ్వరరావు, మంగారావు, రాంబాబు, రాంబాబు, నారాయణ, లాల్, పద్మ, జ్యోతి,కుమారి పాల్గొన్నారు

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే: పాకల దేవదాస్

చిట్యాల ఏప్రిల్ 11(సాక్ష్యం)

చిట్యాల పట్టణంలోని మహనీయుల సెంటర్ లో గల మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహనీయుల విగ్రహాల పౌండర్,నిర్వహణ చైర్మన్ పోకల దేవదాసు అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అయన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన పూలే దంపతులు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని



కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, ఎస్సి విభాగం చైర్మన్ బోడ స్వామి,మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఏస్ కె ఇబ్రహీం,పోకల అశోక్,దేశపాక రాజేష్,గంగారము గణేష్,బెల్లి సత్తయ్య,సిలివేరు శేఖర్,బొబ్బలి రామ్ రెడ్డి,కోమిడాల నర్సిరెడ్డి,ఏళ్ల మల్లేష్, ఏర్పుల పరమేష్, పోషబోయిన నరసింహ,ఏళ్ల చంద్రశేఖర్,ఫరీద్,బోడ శ్రీను,నూనె శ్రీకాంత్ జుట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు

## చేబ్రోల్ కిరణ్కు 14 రోజుల రిమాండ్

గుంటూరు,ఏప్రిల్11(సాక్ష్యం): మాజీ సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెదేపా కార్యకర్త చేబ్రోలు కిరణ్‌కు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. శుక్రవారం మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అతడికి ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య కోర్టుకి తరలించారు. వాదనలు విన్న న్యాయస్థానం.. నిందితుడు కిరణ్‌కు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మంగళగిరి గ్రామీణ సీఐపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేబ్రోలు కిరణ్‌పై 111 సెక్షన్ పెట్టడంపై జడ్జి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇష్టానుసారం సెక్షన్లు పెట్టి చట్టాన్ని అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో వై.ఎస్.భారతిని ఉద్దేశించి కిరణ్ చేసిన అసభ్య వ్యాఖ్యలను తెదేపా అధిష్ఠానం తీవ్రంగా పరిగణించిన విషయం తెలిసిందే. అతడిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ వెంటనే మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో కిరణ్‌పై బెయిల్‌కు వీల్లేని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదైంది. రంగంలోకి దిగిన పోలీసులు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ-ఇబ్రహీంపట్నం మధ్యలో కిరణ్‌కుమార్ ఉన్నట్లు- గుర్తించి గురువారం అరెస్ట్ చేశారు.

## వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

కడప,ఏప్రిల్11(సాక్ష్యం): వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు





హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు- చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు.

## మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల

### అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు

### ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి

అమరావతి,ఏప్రిల్11(సాక్ష్యం): లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్





శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

# బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం

- టిడిపికి ముందునుంచీ బిసిల వెన్నుదన్ను
- అగరిపిల్ల వడ్లమాఉలో బిసిలతో ప్రజావేదిక
- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు
- కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు

ఏలూరు,ఏప్రిల్11(సాక్ష్యం): టిడిపికి మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు.



విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు- చేస్తున్నామని వెల్లడించారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు పులే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు. జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా పులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# పోలీసులపై గోరంట్ల మాధవ్ దాడి

### నాన్ బెయిలబుల్ కేసు నమోదు

### కోర్టులో హాజరు పర్చిన గుంటూరు పోలీసులు

గుంటూరు,ఏప్రిల్11(సాక్ష్యం): వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై నాన్ బెయిల్‌బుల్ కేసు నమోదు చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం గుంటూరులోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ గోరంట్ల మాధవ్ అరెస్ట్ వివరాలను విశదీకరించారు. వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసులో చేబ్రోలు కిరణ్ కుమార్‌ను అరెస్ట్ చేశామని.. ఆ క్రమంలో పోలీసుల అదుపులో ఉన్న అతడిపై చుట్టగుంట వద్ద గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని తెలిపారు. అయితే గోరంట్ల మాధవ్.. పోలీసులపై జులుం ప్రదర్శించడమే కాకుండా.. వారి విధులకు సైతం ఆటంకం కలిగించారన్నారు. ఇది నేరపూరిత చర్య అని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ దాడిలో గోరంట్ల మాధవ్‌తోపాటు మరో ఐదుగురు పాల్గొన్నారని వివరించారు. ఇక ఎస్పీ కార్యాలయం వద్ద సైతం చేబ్రోలు కిరణ్ కుమార్‌పై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గోరంట్ల మాధవ్‌పై నాన్ బెయిల్‌బుల్ కేసు నమోదు చేశామని ఎస్పీ వివరించారు. వైఎస్ భారతీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను.. అతడి సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా అరెస్ చేసి గుంటూరు తీసుకు వచ్చారు. ఆ క్రమంలో చేబ్రోలు కిరణ్ కుమార్‌పై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం గోరంట్ల మాధవ్‌ను అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించి.. అటు- నుంచి నల్లపాడు పీఎస్ తీసుకు వెళ్లినట్లు చెప్పారు. మీడియా సమావేశానికి రావలంటూ పోలీసుల కోరాగా.. రానంటూ సమాధానం ఇచ్చాడు. ఎంపీగా పని చేసిన వ్యక్తిని ఎలా మీడియా సమావేశంలో



శుక్రవారం గోరంట్ల మాధవ్‌ను నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు తరలించి.. వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అనంతరం కోర్టులో హాజరుపరుస్తామని స్పష్టం చేశారు. ఇక వైద్య పరీక్షల అనంతరం మాధవ్ ముఖానికి మాస్క్ వేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. అందుకు అతడు ససేమిరా అన్నాడు. దీంతో మాస్క్ వేసుకోవాలంటూ మాధవ్‌ను పోలీస్ ఉన్నతాధికారులు కోరారు. మాస్క్ వేసుకునేందుకు అతడు నిరాకరించాడు. ఇక ప్రవేశపెడతారంటూ గోరంట్ల మాధవ్ పోలీసులతో వాగ్వాదానికి దిగి.. భీష్మించుకోవడంతో.. అతడిని మీడియా ఎదుట ప్రవేశపెట్టకుండానే.. నేరుగా కోర్టుకు పోలీసులు తరలించారు. ఇక కోర్టు వద్దకు వైసీపీ నేతలు అంబటి రాంబాబు, పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, మేరుగ నాగార్జునతోపాటు భారీగా వైసీపీ శ్రేణులు చేరుకున్నాయి. దీంతో కోర్టు వద్ద పోలీసులతో గోరంట్ల మాధవ్‌తోపాటు వైసీపీ నేతలు.. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.

# టిటిడి గోశాలపై ఆరోపణలు దుర్మార్గం

### రుజువు చేయాలని భూమనకు భాను సవాల్

తిరుపతి,ఏప్రిల్11(సాక్ష్యం): ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయంటూ టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టిటిడి పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధపు ఆరోపణలు చేయడం కాదని.. గోసాల పరిశీలనకు రావాలని కరుణాకర్ రెడ్డికి భానుప్రకాష్ ఛాలెంజ్ విసిరారు. శ్రీవారిని కించపరిచే విధంగా వ్యవహారాలు నడిపిన చరిత్ర కరణాకర్ రెడ్డిది అంటూ మండిపడ్డారు. ఆయన వస్తే అన్ని రికార్డులను చూపిస్తామన్నారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎలాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్టు- మాట్లాడటం కరుణాకర్ రెడ్డికి తగదన్నారు. లీగల్‌గా చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని హెచ్చరించారు. శ్రీవారి ప్రసాదాలకు వాడిన పదార్థాలు కూడా నాణ్యమైనవి కాదని ఇప్పటికే నివేదికలు ఉన్నాయన్నారు. 'నేను ఉంటా, అధికారులు ఉంటారు. టిటిడి గోశాలను కరుణాకర్ రెడ్డి పరిశీలన చేయవచ్చని సవాల్ చేశారు. అనారోగ్యంతో చనిపోయిన గోవుల వివరాలను టిటిడి రికార్డులను నిర్వహిస్తోందన్నారు. కరుణాకర్ రెడ్డి హయాంలో టిటిడిలో పెద్దఎత్తున నిధులను దారి మళ్లించిన ఘనత ఆయనదే అంటూ భాను ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని భూమన తెలిపారు. ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా పట్టించుకోకుండా ఉన్నారని విమర్శించారు. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉందన్నారు. వందకు పైగా ఆవులు చనిపోయాయని... ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారని ఆరోపించారు. ఈ ఆరోపణలను భాను తీవ్రంగా ఖండించారు. రాజకీయం కోసం ఇలాంటి ఆరోపణలు తగవన్నారు.

## గోశాల గోవుల మృతి ఆరోపణలు సత్యదూరం

### అత్య ప్రచారాలుగా కొట్టి పారేసిన టిటిడి

తిరుమల,ఏప్రిల్11(సాక్ష్యం): గోశాలలో ఇటీవల గోవులు మృతి చెందాయంటూ కొద్దిమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మృతి చెందిన గోవుల ఫోటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఫోటోలు అసలు గోశాలకు సంబంధించినవి కావు, దురుద్దేశంతో కొద్ది మంది మృతి చెందిన గోవుల ఫోటోలను టిటిడి గోశాలలో



మృతి చెందినవిగా చూపించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారం అని కొట్టిపారేసింది.. గోవుల చనిపోయా యంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిటిడి, ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే ఈ ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నకు చెందిన గోశాలలో గోవులు మృతిచెందాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇక, ఈ వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. ఆరోపణలు గుప్పించారు.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. స్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. అయితే, ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయంటూ వస్తున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది..

# నేడు ఏపీ ఇంటర్ ఫలితాల ప్రకటన

### అధికారిక వెబ్‌సైట్.. వాట్సాప్‌లో వెల్లడి

### ఫలితాలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ్

అమరావతి,ఏప్రిల్11(సాక్ష్యం): ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాంది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది.

తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో మొబైల్ జోన్'గా ప్రకటించారు. ఈ సంవత్సరం -టెన్త్, ఇంటర్ హాల్‌టికెట్లు- విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5న మొదలై 25వ తేదీతో ముగిసాయి. ప్రస్తుతం మూల్యాంకన ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు విడుదల చేయనున్నట్లు- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వర్గాల సమాచారం.

# విశాఖలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం

విశాఖపట్టణం,ఏప్రిల్11(సాక్ష్యం): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అవిశ్వాస పరీక్షకు సమయం దగ్గర పడుతోన్న వేళ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి.. తెలుగుదేశం పార్టీ కండువా కప్పేసుకోవడానికి సిద్ధం అయ్యారు. గాజువాక ప్రాంతానికి చెందిన వంశీ.. వైసీపీకి గుడ్‌బై చెప్పి.. పార్టీ మారడం ఆసక్తికర పరిణామం. అయితే, తిప్పల వంశీ రెడ్డి తండ్రి తిప్పల నాగిరెడ్డి 2019 ఎన్నికల్లో.. గాజువాక నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విజయం సాధించారు. గత ఎన్నికలో టిక్కెట్ లభించకపోయినా జగన్మోహన్ రెడ్డి వెన్నంటే వున్నారు. ప్రస్తుతం వంశీ సోదరుడు దేవన్.. గాజువాక వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. మరో ముగ్గురు కార్పొరేటర్లను తమవైపు తిప్పుకో గలిగితే కూటమి మ్యాజిక్ ఫిగర్‌కు చేరువయినట్టే లెక్క. మరోవైపు, వైఎస్ఆర్‌సీపీ నుంచి ఇటీవల కూటమిలో చేరిన వాళ్లకు టచ్‌లోకి వెళ్లింది. మారుతున్న సమీకరణాల నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆసక్తికరమైన కామెంట్ చేశారు. అధికారంలో ఉన్న పార్టీ కావడంతో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండానే కార్పొరేటర్లు.. తమ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. మేయర్ పీఠం మారుతుందనే నమ్మకం తమకు ఉందన్నారు.

కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డితో ఉదయం నుంచి ఓ హోటల్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్., ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీ యాదవ్..మంతనాలు సాగించారు. మేయర్ పీఠం ఖచ్చితంగా కూటమిదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.. కాగా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాసం తీర్మానం చుట్టూ రాజకీయం రసకందాయంలో పడింది. అవిశ్వాసం నెగ్గితే మేయర్, డిప్యూటీ- మేయర్ పంపకాలపై కూటమిలో ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది.. డిప్యూటీ మేయర్ పై క్లారిటీ రాకుండా క్యాంప్ రాజకీయాలకు వెళ్లలేమని జనసేనలో సగం మంది కార్పొరేటర్లు తేల్చేశారట.. దీంతో అటు టీడీపీ, ఇటు- జనసేన నాయకత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఇక, ఈ నెల 19వ తేదీన జీవీఎంసీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరుగుతుంది. మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్షలో నెగ్గుతారా.. లేదా.. అనేది అప్పుడు తేలనుంది..మరోవైపు., క్యాంప్ రాజకీయాలు దేశం దాటేయడంతో రాజకీయ ఉత్కంఠ పెరుగుతోంది. టీడీపీ కార్పొరేటర్లు మలేషియాలో మకాం వేస్తే.. వైసీపీ తన వర్గాన్ని శ్రీలంకలో మోహరించింది. కమ్యూనిస్టు పార్టీలకు ఇద్దరు సభ్యులు ఉండగా.. అవిశ్వాసం ఓటింగ్ కు దూరంగా ఉంటారని సమాచారం.

## అయ్యప్ప స్వామి పుట్టినరోజు భక్తులకు అన్నదానం

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)

కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ సహకారంతో మణికంఠ భక్త బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమం





నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు పాల్గొని మాట్లాడారు..ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు మండల ప్రజలపై ఉండాలని కోరారు. అన్నదాన కార్యక్రమానికి 1200 మంది భక్తులు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో బత్తిని హనుమంతరావు, చల్లారా మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, సురభి నరసయ్య, రావెళ్ల కృష్ణారావు, తూముల శివప్రసాద్, ఈదుల పురం శ్రీను, తమ్మన వెంకట నాగ, అవతారం గడ్డం గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి సోమేశ్వరరావు, ఓరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)

అయ్యప్ప స్వామి వారి జన్మదినము సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష



ప్రచార సమితి కోదాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం దాతల ద్రవ్య సహాయముతో ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా అన్నప్రసాద వితరణ జరిగినది. అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షుడు వంగవీటి నాగరాజు , స్వామి పుల్లయ్య బత్తిని కృష్ణ, చంద్రశేఖర్ వైస్ ప్రెసిడెంట్, ఉప కార్యదర్శి వెంకటేష్, అరవపల్లి సత్యనారాయణ, జగని ప్రసాద్, మడత రవి గురు స్వామి, ఎర్నేని బాబు, పైడిమర్ సత్తిబాబు, గుళ్లపల్లి సురేష్, రమేశ్ ,బొలిశెట్టి కృష్ణయ్య19 వ వార్డు ప్రముఖులు ముంద్రా రామారావు, పర్వతనేని కృష్ణయ్య, పొనగళ్ళ వీరారెడ్డి, కొల్ల కోటిరెడ్డి ప్రసన్న, బుసిరెడ్డి ప్రసాద్ రెడ్డి,, తూములూరు ఉ పేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిభాపూలే 198వ జయంతి

### లి టి బి సి ఎస్ ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 11 సాక్ష్యం న్యూస్)

సామాజిక విప్లవ రథసారథి అసమానత, అణిచివేత,ఆధిపత్యం, అవిద్య మరియు వివక్షకు వ్యతిరేకంగా తన జీవితం మొత్తం పోరాడిన వీరుడు, ధీరుడు, యోధుడు, మహాయోధుడు భారత జాతి ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిభాపూలే 198వ జయంతి సందర్భంగా టి బి సి ఎస్ ఎస్ ఉమ్మడి



నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆ మహనీయుని ఉన్నత, అత్యున్నత మరియు మహోన్నత స్ఫూర్తిని, ఆదర్శాన్ని కొనసాగిస్తూ ఆ మహానుభావుడు చూపిన బాటలో, అడుగుజాడలలో నడుద్దామని ఈ సందర్భంగా మహాజన ప్రజానీకానికి పిలుపునిచ్చారు. మహనీయుని జయంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమంలో ఏ ఒక్క అధికారులు పాల్గొనకుండా రాజకీయ నాయకులు మాత్రమే పాల్గొన్న సంఘటన శోచనీయమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఊదరగొట్టే కాంగ్రెస్ ప్రభుత్వం మహనీయ జయంతి అధికారికంగా నిర్వహించకపోవడానికి ఏ విధంగా సమర్థిస్తుందో నాయకులు చెప్పాలన్నారు బీసీ సంఘాల నాయకులు ఇదేమి ప్రశ్నించకుండా నాయకుల మన్ననలు పొందడమే పరమావధిగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులు జరగటం వల్ల బీసీలకు రాజ్యాధికారం వస్తుందన్న నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. ఇప్పటికైనా బీసీ నాయకులు మేధావులు వివిధ పార్టీల బీసీ నాయకులు గొంతు ఎత్తి హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్ప బీసీ రాజ్యాధికారం సాధ్యం కాదన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దసరాజు జయరాజు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ కొల సైదులు, ఈశ్వర చారి, బీసీ విద్యార్థి సంఘం నాయకులు మహేష్ గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, నరసింహ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

## అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్):

ములుగు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కృషి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి.మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో, ఏటూరునాగారం లోని 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ను 50 పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ కి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ అయబ్ ఖాన్ హాజరైనారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ ఏటూరునాగారం లో 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ను, 50 పడకల హాస్పిటల్ అప్ గ్రేడ్ చేస్తూ 22 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడమైనది.మంత్రి సీతక్క కృషి వల్ల ఏటూరునాగారం మండలం అభివృద్ధి వెలుగులు వెలుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఎప్పుడైతే రాష్ట్ర మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ములుగు నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏటూర్ నాగారం మండలానికి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 50 పడకల హాస్పిటల్ అప్ గ్రేడ్ చేయడం ద్వారా ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి, చుట్టుపక్కల మండలాల వారికి కూడా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందుతాయని, వైద్య సేవల కోసం ప్రయాణ సమయం



ఆదాఅవుతుంది, రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరాంతరం పరీక్షించడానికి వైద్యులు కూడా పెరుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రెసిడెంట్ జయరామ్ రెడ్డి ,కన్నాయిగూడెం మండల ప్రెసిడెంట్ అఫ్సర్ పాషా, వెంకటాపురం మండల ప్రెసిడెంట్ హుస్సేన్ , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మాజీ జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ,మండల ఇంచార్జ్ పూజారి సురేందర్, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ ఎండి ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, గంపల శివ .తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గంజి లో పంబ ఆరట్టు

### - అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి అభిషేకం పడిపూజ
### - లోక కళ్యాణమే మా లక్ష్యం: జై శబరీష భక్త బృందం

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం ఏప్రిల్ 11:

పాలమూరు జిల్లా కేంద్రం లోని కొత్త







గంజిలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జై శబరీష భక్త బృందం పంబా ఆరట్టు నిర్వహించారు.



శుక్రవారం కొత్త గంజిలోని లక్ష్మీనరసింహ ఆలయ ప్రాంగణంలో గల శివాలయం లో అయ్యప్ప స్వామి చక్ర స్నానం,అభిషేకం పడి పూజ ఘనంగా నిర్వహించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది హరి హర పుత్ర అయ్యప్ప స్వామి పూజ చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా జై శబరీష భక్త బృందం అధ్యక్షులు జనార్దన్ గురుస్వామి మాట్లాడుతూ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్రంలో జన్మించారని ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి క్షేత్రంలో పంబా ఆరట్టు మాదిరిగా పాలమూరులో నేడు పాలమూరు ఆరట్టు నిర్వహించామని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వామి ఆలయంలో ఈ పంబ ఆరట్టు కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని భక్తుల నుండి అశేష ఆదరణ లభిస్తున్నందున ప్రతి సంవత్సరం పంబా ఆరట్టు నిర్వహిస్తామన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలోనీ శివాలయంలో అయ్యప్ప స్వామి వారి అభిషేకం పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ లో భక్తులు స్వామి పాటలలో రెండు గంటల పాటు హోరెత్తించారు . పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ గురుస్వామి మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది అన్నారు. సహకరించిన దాతలకు పూజలను దిగ్విజయం చేసిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. లోక కళ్యాణార్థమై ఈ పంబా ఆరట్టు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ,జయంతి వేడుకలు

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్)

మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త 198వ,జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బహుజన ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా,రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు వివిధ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంఘాల నాయకుల తోపాటుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన అనేకమంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆనాటి సమాజంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల పట్ల అనేక దురాగతాలపై సాంఘిక ఉద్యమాలతో సావిత్రిబాయి పూలేతో కలిసి అనేక అవమానాలు,అవహేళనలను భరిస్తూ తన జీవితాలను బడుగు బలహీన ప్రజల జీవితాల్లో వెలుగుల నింపుట కొరకు త్యాగం చేసిన మహా గొప్ప ఆదర్శ దంపతులుగా చరిత్రలో నిలిచిపోయారని తెలియజేస్తూ,ఒక్క సిరా చుక్క కొన్ని వందల కోట్ల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల



ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన్ ముక్తి పార్టీ నుండి పలువురు ప్రముఖ నాయకులు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బహుజన్ ముక్తి పార్టీ ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీషాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోసిన్,అన్యా నాయక్ పాస్టర్,కమ్మరి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇరాపురిరామకృష్ణ, రాంబాబు,మోతిలాల్,ఎకో నారాయణ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ సాయి కృష్ణ స్టీల్ సిండికేట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం):

అయ్యప్ప స్వామి వారి జన్మదినం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సాయి కృష్ణ స్టీల్ సిండికేట్ మేళ్ళచెరువు రోడ్ వద్ద కొత్తూరు పూర్ణ చంద్రావు, కొత్తూరు శ్రీనివాసరావు, ఆర్వపల్లి శంకర్ వారి సహకారం తో 500 మందికి శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, జడ్ సి నాగరాజు,ఆర్ సి బెలిదే భరత్ కుమార్,డిపిసి ఇమ్మడి సతీష్ బాబు, డి పి వో బండారు శ్రీనివాస రావు,ఆర్ ఈ సి కొండూరు మాధవి,స్టీల్ సిండికేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉత్తమ తెలుగు జర్నలిస్టు ఎంపికైన వెంకన్నకు సన్మానం

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో, మహాత్మ జ్యోతిబాపూలే భవనంలో, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగస్తులు పత్రికా రిపోర్టర్ గుండె పూరి వెంకన్నకు లాయర్



కి ఘనంగా సన్మానం చేశారు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నూతనంగా మిర్యాలగూడకు వచ్చిన సబ్ రిజిస్టర్ బలరాం మరియు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నేతి సత్యనారాయణ మరియు ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన గుండెపూరి వెంకటేశ్వర్లు ముగ్గురికి బిసి జేఏసీ ఆధ్వర్యంలో కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు సామాజిక సేవకులు ఈ కార్యక్రమాన్ని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ బీసీ రాష్ట్ర నాయకులు కోల సైదులు బీసీ రాష్ట్ర నాయకులు తమ్మడ బోయిన అర్జున్ బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు యాదవ సంఘం అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ డాక్టర్ రాజు, తిరుమలగిరి అశోక్, కొండయ్య నాయుడు పి సత్యనారాయణ, కడప వెంకటేశ్వర్లు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ కొండారం శ్రీనివాస్ దుగ్గి శ్రీనివాస్ పోగుల సైదులు అంజి బాబు సుదర్శన్ బాల శ్రీనివాస్ నాయుడు శీలం వీరస్వామి ఎర్రయ్య మధుసూదన్ మట్టయ్య భాస్కర్ అడ్వకేట్ నాయిని భాస్కర్ పృథ్వీరాజ్ బత్తుల కృష్ణ ఈశ్వర చారి బ్రహ్మ ముని పి శ్రీనివాస్ నక్క శ్రీనివాస్ పండిట్ శ్రీనివాస్ గంధం సైదులు నారాయణ అప్పారావు, బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేందుకు ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ కృషి అభినందనీయం

### అయ్యప్ప గార్డెనర్ సొసైటీ చైర్మన్ దేవబత్తిని రజనీకాంత్

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం):

ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేందుకు ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అయ్యప్ప గార్డెన్ సొసైటీ చైర్మన్ దేవ బత్తిని




రజనీకాంత్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణం లోని రామాపురం రోడ్డులో చారిత్రాత్మకంగా నిర్మించిన 100 అడుగుల జాతీయ జెండా ప్రదేశం సుందరీకరణ పనులకు భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాస రావు, సామినేని రమేష్ , కంటు నాగార్జున, వెంకన్న, సేకు రమేశ్, చల్లా లక్ష్మీ నరసయ్య,రామారావు,వెంకన్న ఉపేందర్,శ్రీ లక్ష్మీ, సంధ్య,నవీన్, పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్):

మహాత్మా జ్యోతిరావు పూలే198వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ శాఖకార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి అధ్యక్షతన అన్ని యూనియన్లు సంఘాల నాయకులు ఉద్యోగులు సిబ్బంది పూలమాలలాతో



ఘనంగా జయంతి నిర్వహించడం జరిగినది. డిఈఈ శ్రీనివాస చారి, విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం నాయకులు మారం శ్రీనివాస్ ఏడిఈ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘ సంస్కర్త సామాజిక తత్వవేత్త సమాజంలోని కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దార పోసిన మహాత్ముడు మహిళల తలరాతను మార్చిన విధాత వితంతు మహిళల కోసం అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించి వారి జీవితాలకు బంగారు పునాదులు వేసిన దీశాలి మహాత్మా జ్యోతిబా పూలే... సమసమాజ నిర్మాణమే తన లక్ష్యమని చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూ పూలే కు ఘనంగా నివాళులర్పించిన వారు విజయ్ కుమార్ ఆంజనేయులు వెంకటేశ్వర్లు షఫీ రిజ్వాన్ సైదులు వీరభద్ర రావు నవీన్ రెడ్డి రవికుమార్ అనసూర్య నరసింహారావు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోదూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి, ఈసీ



మెంబర్లు ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళి లతో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం నూతన వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి,గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నారాయణఖేడ్ నియోజకవర్గంబిఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్ )

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సంజీవరెడ్డి స్వగృహం లో





ఈరోజు సామాజిక అసమానతలను రూపుమాపిన సంఘం సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ముందుగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమస్త సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త సామాజిక దర్శనీకుడు దేశానికి పూలే అందించిన సేవలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు వర్ణ వివక్షను తావు లేకుండా విద్య సమానత్వం,ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి,బాటలు పడతాయని, మహాత్మాగాంధీ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవ రెడ్డి మాజీ సర్పంచ్,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,రామకృష్ణ,మాణిక్యం, దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీలు,దీపక్ రెడ్డి యువ నాయకులు, శంకర్ ముదిరాజ్,నెహ్రూ నాయక్,కిషన్ నాయక్,సుబారు, గౌస్ చిస్తి,మారుతి,శంకర్ నాయక్, శుభన్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్,తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జిల్లా (సాక్ష్యం న్యూస్ ) :

హనుమకొండ కాంగ్రెస్ పార్టీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కుడా చైర్మన్ ఇనగాల



వెంకట్రాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాటల్లుతూ ఎందఱో మహనీయుల పోరాటాల ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోవడం జరిగిందని ఆ మహనీయుల్లో జ్యోతి రావు పులే ఆదర్శంమన్నారు. సమాజంలో అణగారికి వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే. పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తి దాయకమని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ నాగరాజు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, జిల్లా ఐ ఎన్ టి యు సి చైర్మన్ కూర వెంకట్, అంబేద్కర్ రాజు, బంక సరళ-సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, పల్లె రాహుల్ రెడ్డి, ఇప్ప శ్రీకాంత్, బండారి జనార్ధన్ గౌడ్, రాజమల్లా రెడ్డి. మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, వల్లపు రమేష్, రహీమున్నిస్సా బేగం, తాళ్ళపల్లి మేరీ, తక్కలపల్లి మనోహర్, పి. ఆంజనేయులు, గాండ్ల స్రవంతి, మహమ్మద్ ఖుర్షీద్, మండల సమ్మయ్య, లహరి, మల్లం కుమార్, ఆజాద్ సింగ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):

ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఎదుట శుక్రవారం లొంగిపోవడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అదికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి “పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి” కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హెూదాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు అనగా ఏసి ఎం 03, పార్టీ సభ్యుడు 01, ఆర్ పి సి కమిటీకి చెందిన 18 మంది, మొత్తం 22 మంది ములుగు ఎస్పీ ముందు లొంగిపోవడం జరిగింది లొంగిపోయిన వారి వివరాలు ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస, ఏ సీఎం. పి పి సి ఎం హెూదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆద్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హెూదా నుండి ఏసి ఎం గా ప్రమోషన్ పొందినాడు. ఇతను మార్చి 2017 లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిదిలో కొత్త చెరువు అంబుష్ ఘటనలో 12



మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో మరియు ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్మా గ్రామం వద్ద పోలీసులపై చేసిన దాడిలో డి ఆర్ జి/సిఆర్పిఎఫ్. జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొనడం జరిగింది.

చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ ఏ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏ సీఎం. హెూదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హెూదా పొంది కోమటిపల్లి ఆర్ పి సి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో మరియు పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటన లో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు చనిపోయినారు. చతిస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ ఓ ఎస్. డిప్యూటీ కమాండర్ ఏ సీఎం. హెూదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందినాడు. ఇతను 2017 లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సిఆర్పిఎఫ్. జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిదంగా 2020 లో జరిగిన మిన్పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022) లో 2 డి ఆర్ జి. జవాన్లు మృతి చెందిన సంఘటనలో, ఇతగూడెం దాడి (2022) లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. పూణేం సుక్కు, ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేయడం జరిగింది. ఆదేవిదంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, మరియు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాససోడి, మడకం దేవా, మడవి జోగా, బిరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, షూరిటీ రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోవడం జరుగుతుంది. వీరు మావోయిస్టులకి పోలీసుల యొక్క సమాచారం, బియ్యం, కూరగాయలు ఇతర వస్తువులు చేరవేయడం జరిగేది. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ మాట్లాడుతూ అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉ పాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ . సిబ్బంది పాల్గొన్నారు.

# పాలమూరులో పంబ ఆరట్టు...

### అంగరంగ వైభవంగా కొనసాగిన అయ్యప్ప చక్రస్నానం

### లోక సుభిక్షం కోసమే హరి హర పుత్ర అయ్యప్ప స్వామి పడి పూజ అభిషేకం..

### భారీగా తరలివచ్చిన భక్తులు..

### అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్ 11:









హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని పాలమూరులో పంబ ఆరట్టు నిర్వహించిన అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి . అయ్యప్ప స్వామి జన్మదినం ఉత్తర నక్షత్ర కావడంతో శుక్రవారం మౌంట్ బేసిల్ స్కూల్ పక్కన ఉన్న చిలమేశ్వర దేవాలయ ప్రాంగణం ఊట బావిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పంబ అరట్టు చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా గత సంవత్సరం మరియు ఈరోజు శుక్రవారం 11- 4- 25 అయ్యప్ప జన్మదినం మరియు ఉత్తర నక్షత్రం కావడంతో శబరిమలలో పంబ ఆరట్టు ఏ విధంగా చేస్తారో పాలమూరులో కూడా అదే విధంగా అద్భుతంగా చేయడం జరిగిందన్నారు .ఈ రోజు పాలమూరు అధ్యయనంలో ఒక మరుపురాని ఘట్టంగా ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం రఘుపతి శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించామన్నారు. పూజల అనంతరం భక్తులకు వనభోజనాలు ఏర్పాటు చేశామన్నారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజంగా ముగిసింది అన్నారు. సహకరించిన దాతలకు పూజలను దిగ్విజయం చేసిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

**“లోక సుభీష్టం కోసమే పాలమూరు అరట్టు..**

ఇరువింటి శ్రావణ్ శర్మ అయ్యగారు మాట్లాడుతూ చంద్రమానం ప్రకారం మనం క్షేత్రమాసంలో ఉన్నాం, కేరళ లోని శబరిమల లో సౌరమానం ప్రకారం ఫాల్గుణ మాసం ఉత్తర నక్షత్రం లో అయ్యప్ప స్వామి పుట్టిన రోజును జరిపిస్తారన్నారు. కేరళలోని శబరిమలలో అయ్యప్ప స్వామినీ దేవాలయం నుండి దాదాపు 7 కిలోమీటర్లు ఏనుగు అంబారిపై తీసుకొని వచ్చి పంబా నది లో చక్రస్నానం చేసి ఆరట్టు నిర్వహిస్తారన్నారు. శబరి మల మాదిరిగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార నేడు పాలమూరు అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించి ఆరట్టు నిర్వహించారన్నారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి లోక సుభిష్టం కోసమే ఈ పాలమూరు ఆరట్టు నిర్వహించినట్లు తెలిపారు. పాలమూరు అరట్టు కోసం పంబా నది నీరు మహా కుంభ మేళా నీరు ను కూడా చిలమేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న కోనేరులో కలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోనేష్, పవన్ గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించడం జరిగింది... ఈ కార్యక్రమం పడిపూజ ఎంతో వైభవితంగా జరగడం చాలా సంతోషం అనిపించిందన్నారు. పాలమూరు లోని అయ్యప్ప భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారన్నారు.

## మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మార్గదర్శి జ్యోతిరావు పూలే: జిట్టా నగేష్

**చిట్యాల ఏప్రిల్ 11(సాక్ష్యం):** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా



విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా వారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త,సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన పూలే దంపతులు అందరికీ ఆదర్శ ప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీ సి మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,కెవిపీయస్ మండల నాయకులు గాదె ఐలేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రవరం మహేష్,దూడల యాదయ్య, పల్లపు పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను,బీ యస్ పి నాయకులు గ్యార మారయ్య తదితరులు పాల్గొన్నారు.

**వెలిమినేడు లో జ్యోతిరావు పూలే జయంతి:**

వెలిమినేడులో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ అనంతరం మాట్లాడుతూ అన్నగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరూరి దుర్గయ్య,అడపు రమేష్, సురుకంటి మోహన్ రెడ్డి,అరూరి శంభయ్య,దేశబోయిన లింగస్వామి,దేశ



బోయిన నరసింహ,ఏరుకొండ బసవయ్య,గోలి సాయికిరణ్,గోలి నరసింహ,నర్సిరెడ్డి,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యంపై పేరు రాస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి రైతుల కృతజ్ఞతలు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని శుక్రవారం రోజున శాతపురం గ్రామానికి చెందిన రైతు గాదరి రామయ్య గారు ఓ వినూత్న రీతిలో సీఎం శ్రీ రేవంత్




రెడ్డి.మరియు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి. కృతజ్ఞతలు తెలిపారు. జె తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో సాగు చేసిన ధాన్యం రాశిపై రంగులతో సీఎం రేవంత్ రెడ్డి యశస్విని రెడ్డి ఎమ్మెల్యే అని పదాలను రాసి, పక్కన త్రివర్ణపతాక శైలిలో అలంకరించి ప్రజల్లో ఆకర్షణీయంగా నిలిచారు. ఈ చర్యతో రైతు రామయ్య ప్రభుత్వ పాలనపై, ముఖ్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీసుకున్న వేగవంతమైన చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో రైతులకు అందుతున్న మద్దతు ధర, విధానాలు తమకు పెద్ద ఆదరణగా నిలుస్తున్నాయని, అలాగే స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంవినూత్న కృతజ్ఞతాభివ్యక్తి ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు, ఇతర రైతులు ఈ చర్యను ప్రశంసిస్తూ, ఇదే విధంగా ప్రభుత్వానికితమఅభినందలతెలియజేయాలనిభావిస్తున్నారు. ఇదిప్రభుత్వంపైప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్న దానికి మరొక నిదర్శనంగా నిలిచింది.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఓదార్చిన జనగామ జిల్లా చైర్మన్ గ్రంధాలయం మారుజోడు రాంబాబు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను శుక్రవారం రోజున ఓదార్చిన జనగామ జిల్లా గ్రంధాలయం చైర్మన్ శ్రీ మారుజోడు రాంబాబు.మరియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్





చందర్ రెడ్డి. మంగలిబండ తండా గ్రామంలో వరి పొలాలని సందర్శించారు. అలాగే కోమళ్ల,ఖిలశాపూర్ , ఫతెశాపూర్ ఇబ్రహీం పూర్ గ్రామాల్లో వడగళ్ల వానతో అధిక మొత్తంలో వడ్లు రాలి,రైతులకు తీవ్ర నష్టం జరిగింది.రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి దృష్టికి తీసికెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసాఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్,మార్కెట్ డైరెక్టర్ బంధకుమార్ ,లొనే శ్రవణ్,తాటికొండ వెంకటేష్ యాదవ్,నీలం యువరాజ్,ప్రకాష్ రెడ్డి,బాల్ రెడ్డి అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలేజయంతి వేడుకలు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్దా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయనను



స్మరిస్తూ ఆయన శుక్రవారం రోజున చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు పార్నంది వెంకటస్వామి, వైద్యులు డాక్టర్ రాజమౌళి డాక్టర్ సుగుణాకర్ రాజ్, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ డాక్టర్ కృష్ణ , మల్లిగారీ రాజు, ప్రభాకర్, గిరిమల రాజు , శివశంకర్, ఉపేందర్, ఆశిష్, నక్క సురేష్, గద్దసాయి, జెర్రిపోతుల కుమార్, రాగల్ల, ఉపేందర్ బొట్ల శేఖర్, ప్రకాష్ , బోట్ల వెంకటేష్, దేవదానం, ఉపేందర్, రవీందర్ , ప్రసాద్, ఉడుగుల సాగర్, బోట్ల మహేష్, ఉడుగుల నరసింహులు, కమలాకర్, మచ్చ కుమార్, మారయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

–బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు.జ్యోతిబాపూలే



జయంతి సందర్భంగా శుక్రవారం సిద్ది పేటలో పార్టీ నాయకులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా బైరి శంకర్ మాట్లాడుతూ అసమానతల తొలగింపు,స్త్రీ విద్య అభివృద్ధి కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి అభినం దనీయం అన్నారు.బాల్య వివాహాలు కట్టడి చేసి సామాజిక మార్పుకు నాంది పలికిన మహనీయుడు అని కొనియా డారు.అంటరానితనాన్ని రూపుమాప డానికి కృషిచేసిన సామాజిక సంస్క ర్త,నిత్య స్ఫూర్తి ప్రదాత జ్యోతిబాపూలే అని కీర్తించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తపల్లి వేణుగోపాల్, కోదూరి నరేష్,గుండ్ల జనార్ధన్,బాసం గారి వెంకట్,గోనె మార్కండేయులు, పద్మ,సురేష్,సంతోష్, శ్రీనివాస్, కనకరాజు, శ్రీనివాస్ రెడ్డి,యాదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించి న కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

పట్టణంలోని 21 వార్డులో పర్యటిం చడం జరిగింది.మురికి కాలువలలో కవర్లు,సిల్ట్ వలన నిరు నిలిచిపోవడం గమనించి వెంటనే మురికి కాలువలలో సిల్ట్ తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బం దిని ఆదేశించారు.మురికి కాలువ ఒకవైపు వంపుగా ఉండడం వలన మురికి నీరు నిలిచిపోతుందని కావున అట్టి మురికి కాలువ కల్వర్టు నిర్మాణం ఎత్తుని పెంచాలని సిబ్బందికి ఆదేశిం





చారు.పట్టణంలో ఉన్నటువంటి నివాస ప్రాంతాల పరిసరాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు,చెట్లు తొలగించి శుభ్రం చేసుకోవాలని లేనిచో విషపూరిత కీటకాలు,పాములకు ఆవా సం అవకుండా అట్టి ఖాళీ స్థలాన్ని శు భ్రం చేసుకునేలా స్థలం యజమాను లకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.5 వార్డు శ్రీనగర్ కాలనీలో కౌన్సిలర్ వినో ద్ గౌడ్ తో కలిసి వార్డులో పర్యటించ డం జరిగింది.శ్రీనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాంబర్లో ఇసుక,కవర్లు వంటి వాటి వలన ఛాంబర్ లో నీటి ప్రవాహం నిలిచిపోవడంతో వెంటనే ఛాంబర్ లో పేరుకుపోయిన ఇసు క,కవర్లను తొలగించి నీటి అంతరా యం సమస్యను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.సిద్దిపేట పట్టణ ప్రజలు సైతం కవర్లు,సానిటరీ ప్యాడ్స్ వంటి ఇతరత్రా వాటిని బా త్రూంలో వేయకూడదన్నారు.మరియు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సం దర్భంగా పురపాలక సంఘ కార్యా లయంలో కమీషనర్ అశ్రిత్ కుమార్ మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేయటడం జరిగింది.

# ఘనంగా శ్రీ వరవర రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు

### నేడు శ్రీ వరవర రంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవం.

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి అధ్యయనోత్సవ , వార్షిక బ్రహ్మోత్సలు ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా



అధ్యయనోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా శ్రీ వరవర రంగనాయక స్వామి వారి ఈనెల 12వ తేదీ అనగా నేడు రాత్రి 9 గంటలకు స్వామివారికి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 10 గంటలకు శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వరవర రంగనాయక స్వామి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పురుషుల ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా 12వ తేదీ అనగా నేడు ముగ్గుల పోటీలు, సాయంత్రం ఏడు గంటలకు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీ నాడు ట్రాక్టర్ ట్రక్క రివర్స్ పోటీలు నిర్వహించబడునని తెలిపారు. రాత్రి 7 గంటలకు లైటింగ్ ప్రభల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### ఆలయ చరిత్ర:

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరం గ్రామంలో వేంచేసివున్న శ్రీ వరవర రంగనాయక స్వామి వారి విశిష్టత ఏమనగా, పూర్వం రామానుజా ఆళ్వార్లు స్వయంగా సంసార బంధంలో చిక్కుకున్న వారికి ఉపదేశములను కారుణ్యముతో ప్రసాదించి వారిని ఉద్ధరించుటయే కాక, 74 సంస్థనాధిపతులను నియమించి మన సనాతన ధర్మమును ప్రచారం చేయు సమయములో ప్రతి ఒక్కరికి తెలుసుకోవాలనే కోరిక కలదని గ్రహించి



"శ్రీ వైష్ణవ ఆలయములను" నిర్మింపచేసినారు. ఈ కాలములోనిదే "లక్ష్మీనారాయణ, వరవరముని, శ్రీదేవి, భూదేవి, అండాళమ్మ దేవతామూర్తుల విగ్రహములచే నిర్మించబడిన శ్రీ వరవర రంగనారాయణ స్వామి వారి దేవాలయము. లక్ష్మీనారాయణ పరమ పదము నుండి శ్రీ రంగ విమానమున సత్యలోకమునకు వేంచేసి బ్రహ్మదేవుడిచే ఆరాధించబడెను. తర్వాత ఇక్ష్వాకుని ప్రార్థనతో అయోధ్య నందు రఘుకులము, రాజులచే ఆరాధించబడెను. అనంతరం శ్రీరాముడు నారాయణుడను విభీషణుడుకు బహుకరించి లంకకు వెళ్ళమనెను. అట్టి సమయములో మార్గమధ్యమున విభీషణుడు నారాయణను శ్రీరంగం నందు దించెను. ఆ సమయంలో శ్రీరంగం , సౌందర్యమును చూసి లక్ష్మీ నారాయణుడు శ్రీరంగదామము నందు 'దక్షిణ' ముఖముగా చూస్తూ ఉండిపోయెను. అందువల్లనే శ్రీ రంగనాధ ఆలయములకు దక్షిణ ముఖ ద్వారం ఉండును. శ్రీ రామాయణంలో శ్రీరాముడు తన కులదైవం , ధనము అయిన 'శ్రీరంగనాధునికి తానే స్వయంగా తిరువారాధనము సమర్పించేవాడట. ఇంతటి మహాశక్తి కల్గిన, పిలిచిన వెంటనే పలికీ, వరాలిచ్చే శ్రీ వరవర రంగనాయక స్వామి ఆలయం మన గణపవరం గ్రామములో కొలువై ఉండుట జిల్లా వాసులకు అదృష్ట భాగ్యం.

## నేటి హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయండి

–విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించే శ్రీ వీరాంజనేయ హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని బజరంగ్ దళ్ నాయకులు కోరారు. శు క్రవారం ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గ్రామ గ్రామాన హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. మామిడిపల్లి వీరాంజనేయ స్వామి మందిరం నుండి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు శోభయాత్ర ప్రారంభమవుతుందని వారు తెలిపారు. అనంత ఆంజనేయ స్వామి ఆలయం నుండి మొదలుకొని పాత బస్టాండ్ లోని శివాజీ చౌరస్తా వరకు శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్రలో నూతనముగా తీసుకువచ్చిన 15 అడుగుల బలరాముడు విగ్రహం, శివయ్య విగ్రహం, ఆంజనేయ స్వామి విగ్రహాలతో ఊరేగింపు ఉ త్సాహం జరుగుతుందన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సామూహిక




హనుమాన్ చాలీసా పారాయణ జరుగుతోందని తెలిపారు. శోభయాత్ర గోల్ బంగ్లా వద్ద గల శివాజీ చౌక్ నుండి పెద్ద బజార్ మీదుగా చిన్న బజార్ నుండి శివాజీ చౌరస్తా వద్ద ముగుస్తుంది అన్నారు.శ్రీ వీరాంజనేయ శోభాయాత్ర సందర్భంగా హిందూ బంధువులందరూ ఇంటింటికి కాషాయజెండానుఎగురవేయాలని పిలుపునిచ్చారు. హిందువులపై దాడులను ఖండిస్తూ హిందువుల ఐక్యతను, సహనాన్ని ప్రతి ఒక్క హిందూ బంధువు తెలియజేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ బజరంగ్ దళ్ జిల్లా ప్రముఖ ప్రచార్ బొచ్కర్ నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ గంగా చరన్, కార్యదర్శి కొంగి రవి, నగర కార్యదర్శి అజయ్, నగర సేవా ప్రముఖ్ ప్రేమ్, అభి, సురక్ష ప్రముఖ్ ప్రవీణ్, ధర్మ ప్రచార ప్రముఖ్ పవన్, కత్తి శీను, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## పూలే జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

జనగాం జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

పిడత తాడిత వర్గాల కోసం అనగారిన వర్గాల అభివృద్ధి కోసం అణచివేతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే పోరాడిన స్ఫూర్తి కార్మిక వర్గానికి ఆదర్శనీయమని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. శు క్రవారం రోజున ఈ సందర్భంగా లిమహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఆయన జయంతినిలినిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సుంచుకుచెందర్ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ మే 1న ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మికుల దినోత్సవాన్ని నిడమనూరు మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని




పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాద మతోన్మాద విధానాలను పల్లె వాతావరణన్ని చెడగొడుతూ కులవివక్షత అంటరానితనాన్ని మరింత పెంచిపోస్తున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని అన్నారు. ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు. ఈ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాండ్ర ఆనందం బూడిద ప్రశాంత్ ఉపేందర్ మల్లేష్ రాజ్ శివరాత్రి రాజ్ మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష ఎంతో పవిత్రమైనది

–కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :

హనుమాన్ దీక్ష ఎంతో పవిత్రమైనదని



కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై హనుమాన్ దీక్ష దారులకు ఆయన బిక్షను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని హనుమాన్ దీక్ష చేపట్టిన సుమారు 200 మంది హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. మొదటగా హనుమాన్ దీక్ష గురు స్వాములు హనుమాన్ చిత్రపటానికి పూల మాల వేసి అనంతరం హనుమాన్ చాలీసాను సామూహికంగా పారాయణ చేశారు. సాంఘిక భజన పాటలు అనంతరం స్వాములకు ఏర్పాటుచేసిన సహపంక్తి



భోజనంలో స్వయంగా స్వాములకు భోజన ప్రసాదాలను వడ్డించి వారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం గురు స్వాములు వినయ్ కుమార్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. రాబోయే కాలంలో వినయ్ కుమార్ రెడ్డి తప్పకుండా విజయం సాధించి ఎమ్మెల్యే పదవిని అధిరోహించాలని వారు ఆశీర్వదించారు. కోరిన వారికి ఏనాడు కాదనకుండా వందలాది క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేయడం వినయ్ కుమార్ రెడ్డి ఘనతని వారన్నారు

### క్రింద కూర్చొని భుజించిన అధికారులు :

ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా ఎంత ఉన్నత అధికారంలో ఉన్నప్పటికీ భగవంతుని ముందు అందరూ దిగదుడుపే అన్నట్లుగా శుక్రవారం ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దలగుట్టపై కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన హనుమాన్ స్వాముల భిక్ష కార్యక్రమంలో హాజరైన ఉన్నత అధికారులు స్వాములతో పాటు క్రింద కూర్చొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, ఆర్డిఓ రాజా గౌడ్ , మున్సిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్, ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ఎంపీడీవో లు హాజరై సహపంక్తి భోజనంలో భోజన ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ఫోన్ల అప్పగింత

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:

వివిధ చోట్ల వివిధ కారణాలవల్ల, దొంగతనానికి గురైన 10 సెల్ఫోన్లను ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఇంచార్జ్ సత్యనారాయణ గౌడ్ శుక్రవారం బాధితులకు అప్పగించారు. ఒకప్పుడు పోగొట్టుకున్న ఫిర్యాదుదారుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ వాటిపై శ్రద్ధ చూపని పోలీసులు ఫిర్యాదుదారులు అడిగినప్పుడల్లా ఏదో కారణం చేత దాటవేస్తూ వచ్చేవారు. కానీ సత్యనారాయణ గౌడ్ ఫిర్యాదుదారుల బాధను అర్థం చేసుకొని సి ఈ ఐ ఆర్ అనే పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న వారి సెల్ ఫోన్లు లను ఆరా తీసి పట్టుకొని బాధితులకు అప్పగించడం ద్వారా బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో ఎక్కడో ఒకచోట సెల్ ఫోన్లు అపహరణకు గురి అవుతూనే ఉ న్నాయి. కానీ బాధితుల బాధను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కానీ ప్రస్తుత ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ వారి బాధలను వారి ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని పోయిన సెల్ఫోన్లను పట్టుకొని బాధితులకు అప్పచెప్పడం ద్వారా పోగొట్టుకున్న బాధితులు ఎస్హెచ్ఓ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూనే మరోపక్క సంక్షేమ పథకాల అమలుచేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్ గడ్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభిం చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 68 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 68 లక్షల 07వేల 888 రూపాయల విలువగల చెక్కులను అలాగే 26మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 07లక్షల 68వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 94మంది లబ్ధిదారులకు 75లక్షల 76వేల 388 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంట వెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదా రులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగానే



సన్నాలు పండించే రైతులను ప్రోత్స హించేందుకు మద్దతు ధరతో పాటు అదనంగా 500బోనస్ అందిస్తోందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని, రైతులు తమ పంటను అమ్మిన రెండు మూడు రోజులలో డబ్బులు అందే విధంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని నిర్వాహకులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా పేదలకు సంక్షేమ పథకాలు ఆపకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త, విద్యావేత్త, సమానత్వం కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే

కంటోన్మెంట్ ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్):
మహాత్మా జ్యోతిరావ్ పూలే 198 వ జయంతి సందర్భంగా బోయిన్ పల్లి చౌరస్తా లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే ఓ సంఘసంస్కర్త, విద్యావేత్త, అని బడుగుల జీవితాలలో వెలుగులు నింపడానికి, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన యోధుడని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితమే ఆనాడు సమాజంలో ఉన్న అనేక వివక్షలపై, మూఢ ఆచారాలపై పోరాడారు. విద్యతోనే సమాజం మారుతుందని బలంగా నమ్మి ప్రతి ఒక్కరికి విద్యను అందించడానికి అనేక పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత కూడా పూలే దంపతులకే దక్కుతుందని అన్నారు. ఆయన సమాజంలో పేరుకు పోయిన కులవివక్ష, అంటరానితనం, మహిళల పట్ల వివక్ష, సతీసహగమనం లాంటి వాటిపై పోరాడారు. ఆయన చేసిన పోరాటాలతో స్ఫూర్తి పొందిన డా. బిఆర్ అంబేద్కర్ ఆయననే తన గురువుగా ప్రకటించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ కూడా పూలే బాటలో నడుస్తూ ఆశయసాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే రేవంత్ రెడ్డ సర్కారు కులగణన, ఎస్సీ వర్గీకరణ లాంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ కు చెందిన అనేక మంది నాయకులతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిరావ్ పూలేకు నివాళులు అర్పించారు.

## పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి

### జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి పోలీస్ కమిషనర్ బి అనురాధ

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన బి దుద్యా నాయక్,పోలీస్ స్టేషన్ హుస్నాబాద్, ఎన్ వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గజ్వేల్, ఇరువురు శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి



అనురాధ అభినందిం చారు.ఈ సందర్భంగా పోలీస్ కమి షనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు.పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించా లని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణ తో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గు ర్తింపు,గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవా దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్,రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షు లు రవీందర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ రజనీకాంత్ రెడ్డి,సీసీ నితిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోగువారిగూడెం 2 అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం పై తీమ్ ల తో అవగాహన

### బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు పట్టించాలి :అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి

సాక్ష్యం న్యూస్ /ఏప్రిల్ 11/ మిర్యాలగూడ
మహిళా శిశు సంక్షేమ శాఖ మిర్యాలగూడ రూరల్ ప్రాజెక్టు చిల్లాపురం సెక్టార్ పరిధిలో గోగువారి గూడెం అంగన్వాడి కేంద్రంలో 2 లో సీడీపీఓ మమత ఆదేశానుసారం శుక్రవారం పోషణ పక్షం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి తీమ్ ల తో గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భంలో శిశువు వద్ద నుండి జననం వరకు270 రోజులు గరివిని పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలను పట్టిస్తూ ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలన్నారు ఎటువంటి పానీయాలు త్రాగించకుండా ఏడవ నెల నుండి బిడ్డకు తల్లిపాల తో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలన్నారు. ప్రతిరోజు బిడ్డ తీసుకుని ఆహారాన్ని మోతాదు పెంచుకో 24 నెల వరకు అనగా రెండు సంవత్సరాలు ట730ఊరోజులు మొత్తం వెయ్యి రోజుల వరకు జాగ్రత్తగా కాపాడుకుంటే బిడ్డ ఆరోగ్యం పోషణ పరిస్థితి చాలా చురుగ్గా ఉంటుందని లేకుంటే పోషణ లోపానికి గురై శిశు మరణాలకు దారితీస్తుందన్నారు గర్భస్థ శిశువు నుండి వెయ్యి రోజుల వరకు అంటే అంటే రెండు సంవత్సరాల వరకు చాలా ముఖ్యమైన రోజులు అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వాణి టీచర్ ఝాన్సీ రాణి ఆయమ్మ గర్భిణీలు బాలింతలు మహిళలు పాల్గొన్నారు



# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

### రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, సీతక్క.. మెగా జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ




పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయపడ్డారు. వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను సహచర మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సితక్క, కలెక్టర్ లు పరిశీలించారు. తొలిత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రులకు గణమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారధ్యంలో కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు.తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని, ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా మనం నిలిచామని మంత్రి తెలిపారు. నిరుద్యోగుల బాధలను గుర్తించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 59 వేల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ఒకే ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణలోని ప్రజా ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 65 కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు.జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హత ఉండి సాధించే సత్తా ఉంటే అవకాశాలు లభిస్తాయని అందివచ్చిన అవకాశాలను వదులు కోవద్దని జాబ్ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని భవిష్యత్తులో ఉన్నతం గా ఎదగడానికి అప్ గ్రేడ్ కావడానికి ఇలాంటి ఉద్యోగాలు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంపెనీ ప్రతినిధులు మానవత దృక్పథం తో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరం మేరకు శిక్షణ అందజేసి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నిరుద్యోగ సమస్య ను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయని, వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమం లో నియోజక వర్గాల వారిగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే పరకాల భూపాలపల్లి నియోజక వర్గాల్లో జాబ్ మేళా లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండ సురేఖ తెలిపారు. ఈసందర్భంగా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకం అని మంత్రి సురేఖ ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఉద్యోగాల కోసమని రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగాల కోసం యువకులు పోరాడి సాధించుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన సంవత్సర కాలం లో 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ప్రజా



ప్రభుత్వానికి దక్కుతుందని కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఈ ఉద్యోగాలు తోడ్పాటును అందిస్తాయని సుమారు 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని రాబోయే కాలం లో రాష్ట్ర వ్యాప్తం గా 14 వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తం గా వివిధ విభాగాల్లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాల వివరాలు సేకరిస్తున్నామని, అప్పటి వరకు ఖాళీ గా ఉండకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతూనే ఇలాంటి జాబ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా పనిలో అనుభవం నైపుణ్యం లభిస్తుందని అన్నారు. ఏ ఉద్యోగం చేసిన ఉన్నత చదువులు చదువుకోవాలని అలా ఎంతోమంది కలెక్టర్లు గా ఉన్నత ఉద్యోగాలు సాధించారని, తల్లిదండ్రుల కు నిరాశ కలిగించవద్దని, రాబోయే కాలం వరంగల్ జిల్లా కు స్వర్ణ యుగం అని సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మామునూరు ఎయిర్పోర్ట్ జిల్లాకు రావడం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల ల సమష్టి కృషి కి నిదర్శనమని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరగాలని, వరంగల్ నగరం పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాలని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంగా వరంగల్ ఉండాలనేదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పయనించుటకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సీఈఓ రెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ పోశాల పద్మ కావేటి కవిత బైర బోయిన ఉమా బాల్నే సురేష్ బసవరాజు కుమారస్వామి ఫుర్కాన్ బల్దియా అదనపు కమిషనర్ జోనా జడ్ పి సి ఈ ఓ రామ్ రెడ్డి డి ఆర్ డి ఏ కౌసల్య సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపు జ్యోతిరావు పూలే జయంతి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :
భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాపు జ్యోతిరావు పూలే 198 వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మందుల బాలు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి జస్సు అనిల్, కిసాన్ మోర్చా నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి లు హాజరై,ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. వారి ఆశయ సాధనకై పని చేద్దామని నినాదాలు చేయడం జరిగింది.జ్యోతిబా పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, కార్యకర్త, మరియు విద్యావేత్త. ఆయన కుల వివక్ష మరియు లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారు అని అన్నారు ఆయన మహిళా విద్యను ప్రోత్సహించారు మరియు సామాజిక సమానత్వం కోసం సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారు అని అన్నారు. ఈ దేశంలో స్వతంత్రం రాకముందే మొట్టమొదటి ఉపాధ్యాయులుగా వారి దంపతులు ఈ దేశంలో ఆడబిడ్డలపై జరుగుతున్నటువంటి అకృత్యాలను అరికట్టడానికి చదివే మార్గమని చదువు ఉంటేనే వీటన్నిటికీ పరిష్కార మార్గం అని ఆలోచించిన మొదటి పంతులమ్మ వారి సతీమణి విద్యాబుద్ధులు నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు వారి ఆలోచన విధానాన్ని వారి ఆశయ సాధన కొరకు పని చేస్తున్నారని అన్నారు. అలాగే నిజామాబాద్ పార్లమెంట్



సభ్యులు గౌరవ ధర్మపురి అరవింద్ గారు మరియు ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి గారు వారి ఆశయాల సాధన కొరకే పని చేస్తున్నారని ఈ యొక్క ఆర్మూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించడమే దానికి నిదర్శనమని అని అన్నారు. పార్లమెంట్ పరిధిలో నవోదయ విద్యాసంస్థలను తీసుకురావడం ప్రతి ఒక్కరికి విద్య ఎంత అవసరమో పదేపదే పార్లమెంట్లో మరియు శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి అన్నగారు అసెంబ్లీలో పదే పదే బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల గురించి పోరాడుతున్న విధానం చూస్తే వారి ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తున్నట్టుగా అర్థమవుతుంది అని అన్నారు. రాబోయే రోజులలో ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ లే రాజకీయంగా కైవసం చేసుకుంటామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుల వీరభద్రి, మందుల పోశెట్టి, పాన్ శీను, పులి యుగేందర్,గుగులోత్ తిరుపతి నాయక్, వంగ వివేకానంద్, బాసెట్టి రాజ్ కుమార్, శ్రీధర్, ఉదయ్ గౌడ్, కొడిగెల సుధాకర్, ప్రసన్న గౌడ్, గోపి, నవీన్, మోహన్ రెడ్డి, అభిషేక్,నూనె శ్రీనివాస్, కృష్ణ, మనీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రూ. 80 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న సెమినార్ హాలు పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. గ్రంథాలయానికి సంబంధించి సెమినార్ హాల్ నిర్మాణ దశలో ఉండగా పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ వివరించారు. అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రంథాలయంలోని అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.



విద్యార్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని పేర్కొన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులలో జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ జలీల్ ఖాన్, జిడబ్ల్యుఎంసి డిఈ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎంపీ కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
విద్యార్థుల ఉజ్వల భవితకు పాలిటెక్నిక్ బాటలు వేస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని పాలిటెక్నిక్ కళాశాలలో 28 కోట్లతో నూతనంగా నిర్మించనున్న భవనానికి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు గార్లతో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 55 నియోజకవర్గాలలో మొదటి విడతన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో వరంగల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎంపీ తెలిపారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ లో ఇప్పటికే మమునూరు ఎయిర్పోర్ట్ తో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నగర అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియజేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన పూర్వపు విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఈ.వి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ లో ఘనంగా నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి

అల్వాల్ ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్):
మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్, అంబేద్కర్ నగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మైనంపల్లి హనుమంతరావు. కార్యక్రమంలో సిఎల్ యాదగిరి, రాజన్న కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, నిమ్మ అశోక్ రెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డి , వీనస్ మేరీ ,నాగేశ్వరరావు, సంతోష్ రెడ్డి, కృష్ణ గౌడ్ , రాజసింహారెడ్డి, బలవంత రెడ్డి, శేఖర్, సాయిరాం గౌడ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులు అర్పించారు.



## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

నర్సంపేట ఏప్రిల్ 11( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద 198 జ్యోతి బావు పూలే జయంతి వేడుకలు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలు , బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు అండగా ఏన్నో పోరాటాలు చేసి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మహాదేవుని జగదీష్, గిరగాని సాంబయ్య , ఆకారపు మోహన్, అక్కపెల్లి రమేష్ , బ్రహ్మచారి, వెంకన్న సాంబయ్య,మహిపాల్, బిసి నాయకులు పాల్గొనారు.



# రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ గా ఎంఎస్ ధోనీ నియమితులైన సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో చెన్నై అంతంతమాత్రంగానే ఆడుతోంది. అటు బౌలర్ల వైఫల్యంతోపాటు, ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం ఆ జట్టుకు శాపంగా మారాయి. బ్యాటింగ్ లో రుతురాజ్ ఒక్కడే రాణిస్తున్నాడు. తాజాగా అతను కూడా దూరం కావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. చెన్నై పరిస్థితి దీనంగా మారిపోయింది. దీంతో ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై పలు సందేహాలు నెలకొంటున్నాయి. ముఖ్యంగా రుతురాజ్ ను భర్తీ చేసే ఆటగాడు ఎవరా..? అని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రుతురాజ్ గైర్హాజరీలో రాహుల్ త్రిపాఠిని తప్పనిసరిగా టాపార్డర్ లో ఆడించాల్సిన పరిస్థితిలో సీఎస్కే నిలిచింది. తొలి మూడు మ్యాచ్ ల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రాహుల్.. పూర్తిగా నిరాశ పర్చాడు. ఆ తర్వాత అతడిని పక్కన పెట్టారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తనకు తుదిజట్టులో చోటు దక్కడం ఖాయంగా మారింది. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్న రాహుల్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీఎస్కే మిడిలార్డర్లో మార్పులు, చేర్పులు కూడా అనివార్యమయ్యాయి. మరో సీనియర్ ప్లేయర్ దీపక్ హూడా ను జట్టులోకి తీసుకోని పరిస్థితి నెలకొంది. అతను కూడా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. వీరిద్దరూ కాదనుకుంటే ఢిల్లీకి చెందిన యువ ప్లేయర్ వనీశ్ బేడీ, ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ లను ఆడించవచ్చు. రుతురాజ్ కు రీప్లేస్మెంట్ గా ఎవరినైనా తీసుకునే అవకాశముంది. మరోవైపు ఈ సీజన్లో ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్కదానిలోనే విజయం సాధించింది. మిగతా తొమ్మిది మ్యాచ్ ల్లో కనిసం ఏడు మ్యాచ్ ల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్ బరిలో ఉంటుంది. ఇక రుతురాజ్ దూరం కావడంతో జట్టును నడిపే భారం ధోనీపైనే పడింది. 2008 నుంచి 2023 వరకు అప్రతిహతంగా చెన్నైని నడిపించిన ధోనీ.. జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఇక గత సీజన్ నుంచి పగ్గాలు రుతురాజ్ కు అందించగా, కనీసం జట్టు ప్లే ఆఫ్స్ కు కూడా చేరలేదు. మధ్యలో కూడా ఒకసారి రవీంద్ర జడేజాను కెప్టెన్ చేయగా, అప్పుడు కూడా జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. అప్పుడు కూడా ధోనీనే జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక కొత్త సారథిపై జట్టు కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. జట్టు క్లిష్ట పరిస్థితులో ఉన్నప్పుడు ఆదుకునేందుకు తనెప్పుడు సిద్దంగా ఉంటాడని, తాజాగా మరోసారి తన నుంచి అలాంటి స్పందన వచ్చిందని పేర్కొన్నాడు. ఏదేమైనా తలా ధోనీ కెప్టెన్ గా రాకతోనైనా సీఎస్కే పరిస్థితి మెరుగు పడుతుందని సగటు చెన్నై అభిమాని ఆశపడుతున్నాడు.



# కేఎల్ రాహుల్ రియల్ కింగ్

మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కేఎల్ రాహుల్ ఆడిన విధ్వంసక ఇన్నింగ్స్ ఇప్పుడు దేశమంతటా ప్రతిధ్వనిస్తోంది. మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకు అందరూ కేఎల్ రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్‌ను ప్రశంసిస్తున్నారు. ఆర్సీబీతో ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. కేఎల్ రాహుల్ విస్ఫోటక ఇన్నింగ్స్ చూసిన మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా చాలా సంతోషం వ్యక్తం చేశాడు. కేఎల్ రాహుల్‌ను ప్రశంసలతో ముంచెత్తడంతో పాటు 'రియల్ కింగ్'అంటూ పిలిచాడు.బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరిగిన 24వ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్సీబీని 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఢిల్లీ విజయంలో కేఎల్ రాహుల్ కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్ చేస్తూ 93 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అందులో 7 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చూసి అందరూ అతడిని చాలా ప్రశంసిస్తున్నారు. క్రిక్‌బజ్‌లో టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ మాట్లాడుతూ.. "రాహుల్ ఇక్కడే ఆడుతూ పెరిగాడు. దీనికి ముందు కేఎల్ రాహుల్ ఆర్సీబీలో కూడా ఉన్నాడు. కేఎల్ రాహుల్ ఇక్కడికి వచ్చి జట్టును నడిపించాలని కూడా కోరుకున్నాడు. ఈ రోజు కేఎల్ రాహుల్ రియల్ కింగ్.. విరాట్ కోహ్లీ కాదు" అని మనోజ్ తివారీ అన్నారు.ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలోనూ విజయం సాధించింది. కేఎల్ రాహుల్ కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడినప్పటికీ ఈ ఆటగాడు మొదటి మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కేఎల్ రాహుల్ 185 పరుగులు చేశాడు. ఇందులో వరుసగా 2 అర్థ సెంచరీలు ఉన్నాయి. అంతకుముందు కేఎల్ రాహుల్ సీఎస్కేపై 77 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం తర్వాత కేఎల్ రాహుల్ ప్రత్యేక వేడుక అందరి దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ అనంతరం కేఎల్ రాహుల్ మాట్లాడుతూ.. ఇది నా మైదానం, ఇది నా ఇల్లు, ఇతరులకన్నా నాకు బాగా తెలుసు అని అన్నాడు. కేఎల్ రాహుల్ చేసిన ఈ ప్రత్యేక వేడుక వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది!!

భారత స్టార్ విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా తను చాలా యానిమేటెడ్ గా కనిపించాడు. ఈ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై 6 వికెట్లతో సునాయసంగా ఢిల్లీ గెలుపొందింది. మ్యాచ్ మధ్యలో కెప్టెన్ రజత్ పతిదార్ పై అసంతృప్తితోనే కోహ్లీ ఇలా ప్రవర్తించాడని మ్యాచ్ కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్న వీరేంద్ర సెహ్వాగ్, ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించారు. నిజానికి ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆర్సీబీ ఓడిపోయింది. ఆ తర్వాత ఒక దశలో పవర్ ప్లేలో డీసీని బాగా కట్టడి చేసి, మూడు వికెట్లు తీసినా.. ఆ తర్వాత పట్టు కోల్పోయి ఓటమి పాలైంది. లోకల్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విధ్వంసక ఫిఫ్టీ (53 బంతుల్లో 93 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)తో జట్టును ఒంటరిగా విజయతీరాలకు చేర్చాడు. ఇక జట్టు మెంటార్ దినేశ్ కార్తీక్ తో కోహ్లీ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీనిపై అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హెరెత్తిస్తున్నారు. డీసీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒకనొక దశలో బౌండరీ లైన్ వద్ద విరాట్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అప్పుడే అక్కడికి వచ్చిన మెంటార్ దినేశ్ కార్తీక్ తో ఏదో చర్చిస్తూ కనిపించాడు. కాస్త యానిమేటెడ్ గా మైదానం వైపు చేతులు చూపిస్తూ, ఏదో చెబుతూ కనిపించాడు. దానికి దినేశ్ అవునంటూ సమాధానమిచ్చాడు. ఆ తర్వాత ఏదో కంప్లయింట్ చేస్తున్నట్లు విరాట్ బాడీ లాంగ్వేజీ కనిపించింది. నిజానికి దినేశ్ తో అతను ఏం మాట్లాడాడో స్పష్టత లేకపోయినప్పటికీ, కెప్టెన్ రజత్ పై కాస్త అసంతృప్తితోనే చర్చి జరిపినట్లు ప్రచారం అవుతోంది. ఇక డీసీతో ఓటమిపై రజత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ వైఫల్యంతోనే జట్టు ఓటమిపాలైందని విమర్శించాడు. ఒక దశలో మంచి ఆరంభం లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని, 80/1 నుంచి 90/4 గా మారడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డాడు. బ్యాటర్లు సరైన ఇంటెంట్ తో బ్యాటింగ్ చేయాలని సూచించాడు. బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 163 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (37) తో టాప్ స్కోరర్లు గా నిలిచారు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను సునాయసంగా ఢిల్లీ పూర్తి చేసింది. 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫిఫ్టీ తో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఈ సీజన్లో నాలుగో విజయం సాధించిన రెండో జట్టుగా గుజరాత్ టైటాన్స్ సరసన నిలిచింది. మొత్తానికి పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.



# ఆర్సీబీపై రాహుల్ ఫుల్ ఫైర్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం జరిగిన మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్ 6వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో దిల్లీ ప్లేయర్ కేఎల్ రాహుల్ (93లి పరుగులు) కీలక ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. తనదైన క్లాస్ బ్యాటింగ్‌తో ఆర్సీబీకి విజయాన్ని దూరం చేశాడు. అయితే గ్రౌండ్‌లో ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే రాహుల్ తాజా మ్యాచ్ అనంతరం ఉగ్రరూపం చూపించాడు. విన్నింగ్ షాట్ బాదిన తర్వాత అతడు అగ్రెసివ్‌గా సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్‌తో మైదానంలో సర్కిల్ గీస్తూ, 'ఇది నా హోం గ్రౌండ్' అని అర్థం వచ్చేలా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ సమయంలో రాహుల్ ఫుల్ ఫైర్‌లో కనిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంబరాలు ఎవరిని ఉద్దేశించి చేసుకున్నాడో అంటూ నెట్టింట చర్చ మొదలైంది. మరోవైపు 'లోకల్ బాయ్ రాహుల్' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే చిన్నస్వామి తన హోం గ్రౌండ్ అని, ఇక్కడ ఎలా ఆడాలో తనకు బాగా తెలుసని రాహుల్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. ' స్టేడియం చిన్నదే కానీ, పిచ్ మాత్రం ఛాలెంజింగ్‌గా. తొలుత 20 ఓవర్లు వికెట్ కీపింగ్ చేయడం వల్ల నాకు కలిసొచ్చింది. ఇక్కడ ఎలా ఆడాలో అర్థమైంది. బంతి నెమ్మదిగా వస్తుందని అనిపించింది. మంచి ఓపెనింగ్ దక్కితే చాలని అనుకున్నా. నేను భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తే వారికి ఏది టార్గెట్ అవుతుందనేది తెలుసు. అందుకే మొదట్లో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. నా క్యాచ్‌ను వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఇది నా గ్రౌండ్. నా హోమ్. నాకంటే ఇంకెవరికి ఇక్కడి పరిస్థితులు తెలుస్తాయి. చిన్నస్వామిలో ఆడడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా' అని రాహుల్ అన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆర్సీబీ నిర్దేశించిన 164 పరుగుల టార్గెట్‌ను దిల్లీ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. రాహుల్ (91), ట్రిస్టన్ స్టబ్స్ (38లి) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులు చేసింది.


# రూ.110 కోట్ల ఒప్పందాన్ని వదిలేసిన విరాట్ కోహ్లీ!

భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు. జర్మన్ స్పోర్ట్స్ బ్రాండ్ పూమాతో తన రూ.110 కోట్ల ఒప్పందాన్ని ముగించాడు. విరాట్ కోహ్లీ పూమా బ్రాండ్‌తో ఎనిమిదేళ్ల అనుబంధం కలిగి ఉన్నాడు. పూమా బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న విరాట్ కోహ్లీ.. రూ.110 కోట్ల విలువైన ఒప్పందాన్ని కలిగి ఉన్నాడు. అయితే తాజాగా విరాట్ కోహ్లీ ఈ డీల్‌ను వదులుకునేందుకు సిద్ధమయ్యాడని తెలిసింది. విరాట్ కోహ్లీ ఇప్పుడు బిజినెస్ రంగంలో అద్భుతంగా రాణిస్తున్నాడు. తన సొంత బ్రాండ్ అయిన వన్8 కంపెనీని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నాడు. స్పోర్ట్స్‌వేర్, ఫుట్ వేర్, దుస్తులు వంటి విభాగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న వన్ 8ను మరింత విస్తరించేందుకు విరాట్ కోహ్లీ కీలక నిర్ణయం తీసుకున్నాడు. విరాట్ కోహ్లీ ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకెళ్తున్నాడు. విరాట్ కోహ్లీ క్రీడా అథ్లెటర్ కంపెనీ అజిలిటాస్ లో పెట్టుబడిదారుడిగా చేరనున్నట్లు తెలుస్తోంది. అజిలిటాస్ కంపెనీని అభిషేక్ గంగూలీ 2023 సంవత్సరంలో ప్రారంభించారు. అభిషేక్ గతంలో కోహ్లీని పూమాతో పని చేసేలా ఒప్పించాడు. 2017 సంవత్సరం నుంచి కోహ్లీ పూమాకు బ్రాండ్ అంబాసిడర్ గా ఒప్పందాన్ని కలిగి ఉన్నాడు. విరాట్ కోహ్లీకి సొంత బ్రాండ్ వన్8 ఉంది. దీనిని విరాట్ కోహ్లీ 2017 సంవత్సరంలో ప్రారంభించారు. విరాట్ కోహ్లీ ఇప్పుడు తన వన్8 బ్రాండ్ ను అజిలిటాస్ ద్వారా గ్లోబల్ మార్కెట్లోకి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అజిలిటాస్ అభివృద్ధిలో వన్8 కీలక భాగస్వామిగా మారుతుంది. పూమా ప్రతినిధి కూడా విరాట్ కోహ్లీ డీల్ ముగిసిన విషయాన్ని ధ్రువీకరించారు. పూమా ప్రతినిధి మాట్లాడుతూ.. "క్రికెటర్, బ్రాండ్ అంబాసిడర్ విరాట్ కోహ్లీతో తన దీర్ఘకాల భాగస్వామ్యం ముగింపును స్పోర్ట్స్ బ్రాండ్ పూమా ఇండియా ధ్రువీకరిస్తోంది. పూమా విరాట్ భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలియజేస్తోంది. చాలా సంవత్సరాలుగా కోహ్లీతో అద్భుతమైన అనుబంధం ఉంది. " అని అన్నారు. అంటే దీని అర్థం పూమా కోహ్లీ భవిష్యత్ కు శుభాకాంక్షలు తెలిపింది. కోహ్లీతో కలిసి పనిచేయడం గొప్ప అనుభవమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని మింట్ నివేదించింది.



# రోహిత్ శర్మ నా ఫేవరేట్ ఇండియన్ క్రికెటర్

## సన్‌రైజర్స్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన ఫేవరేట్ ఇండియన్ క్రికెటర్ అని, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తెలిపాడు. రోహిత్ శర్మ బ్యాటింగ్ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పాడు. అతని కెప్టెన్సీ కూడా అద్భుతమని కొనియాడాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ క్రికెట్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రావిస్ హెడ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇంటర్వ్యూలో క్వశ్చన్ ఆన్సర్ సెషన్ నిర్వహించగా.. ట్రావిస్ హెడ్ తనదైన శైలిలో బదులిచ్చాడు.రోహిత్ శర్మ తన ఫేవరేట్ ఇండియన్ బ్యాటర్ అని చెప్పిన ట్రావిస్ హెడ్.. ఆస్ట్రేలియా జట్టులో ఉండాలని తాను కోరుకునే భారత ఆటగాడు కూడా అతనేనని తెలిపాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కాకుండా ఇతర ఫ్రాంచైజీకి ఆడాలంటే ముంబై ఇండియన్స్‌ను ఎంచుకుంటానని చెప్పాడు. మూడు ప్రశ్నలకు సమాధానం రోహిత్ శర్మకు సంబంధించినవే చెప్పడంతో రోహిత్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ శర్మకు ట్రావిస్ హెడ్ డై హార్డ్ ఫ్యాన్ ఉన్నట్టున్నాడుగా అని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ట్రావిస్ హెడ్ వైఫల్యం కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్ ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 67, 47, 22, 4, 8 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలను దెబ్బతీస్తోంది. తొలి మ్యాచ్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా 4 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోనైనా ట్రావిస్ హెడ్ రాణించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ట్రావిస్ హెడ్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ అభిమాని సెల్ఫీ రిక్వెస్ట్‌ను అతను నిరాకరించడం నెట్టింట చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సూపర్ మార్కెట్‌కు వచ్చిన ట్రావిస్ హెడ్‌ను కొందరు అభిమానులు సెల్ఫీ కావాలని కోరారు. అందుకు ట్రావిస్ హెడ్ నిరాకరించాడు. తాము సన్‌రైజర్స్ అభిమానులమని చెప్పినా వినిపించుకోలేదు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కాగా.. ఇంత బలుపు ఏంటని ఫ్యాన్స్ మండిపడ్డారు.

# పిచ్ క్యూరెటర్లపై ఆర్‌సీబీ కోచ్ డీకే విమర్శలు

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఫ్రాంచైజీలు.. పిచ్ క్యూరేటర్ల మధ్య జరుగుతున్న వివాదానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మెంటార్, బ్యాటింగ్ కోచ్ దినేశ్ కార్తీక్ మరింత ఆజ్యం పోసాడు. తాము కోరిన పిచ్‌ను బెంగళూరు క్యూరెటర్ సిద్దం చేయలేదని తెలిపాడు. అతను తయారు చేసిన చెత్త పిచ్‌ల కారణంగానే బెంగళూరు వేదికగా జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌లు.. పిచ్ క్యూరెటర్లపై విమర్శలు గుప్పించారు. పిచ్ క్యూరెటర్లు తమకు హోమ్ అడ్వాంటేజ్ లేకుండా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతీ టీమ్ తమకు అనుకూలంగా పిచ్‌లను తయారు చేసుకొని హోమ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకుంటుంది. కానీ ఈ సీజన్‌లో చాలా జట్లు హోమ్ గ్రౌండ్‌లో ఓటమిపాలవుతున్నాయి. అదేం విచిత్రమో గానీ.. ఈ సీజన్‌లో బయటి వేదికలపై దుమ్ము రేపుతున్నఆర్‌సీబీ.. సొంతగడ్డపై మాత్రం తేలిపోతుంది. రెండు వరుస విజయాల తర్వాత చిన్నస్వామి స్టేడియంలో ఆడిన తొలి మ్యాచ్‌లో ఓడిన ఆర్‌సీబీ.. గత మ్యాచ్‌లో వాంఖడే వేదికగా ముంబైపై సంచలన విజయాన్నందుకుంది. కానీ మళ్లీ సొంత మైదానంలో తేలిపోయింది. బుధవారం బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన దినేశ్ కార్తీక్.. స్లో పిచ్‌ల కారణంగా తమ జట్టు ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. కేఎల్ రాహుల్‌ను ఔట్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. 'టీ20 క్రికెట్‌లో పరుగుల వరద పారితేనే అటు బ్రాడ్ కాస్టర్స్.. ఇటు అభిమానులకు పండుగ. ప్రేక్షకులు బౌండరీలనే ఎక్కువగా ఇష్టపడుతారు. మా రెండు హోమ్ మ్యాచ్‌లకు మంచి వికెట్ తయారు చేయాలని క్యూరెటర్‌ను కోరాం. బ్యాటింగ్ అనుకూలంగా ఉంటే పిచ్‌లు రెడీ చేయమని చెప్పాం. కానీ రెండు మ్యాచ్‌ల్లో స్లో వికెట్ తయారు చేశాడు. ఈ రెండు పిచ్‌లు బ్యాటింగ్‌కు సవాల్‌గా మారాయి. అయినా మా బ్యాటర్లు క్రీజులో ఉండి పోరాడే ప్రయత్నం చేశారు. కానీ స్ట్రైక్ రొటేట్ చేయడం.. షాట్స్ ఆడటం కష్టమైంది. పిచ్‌కు తగ్గట్లు మా దూకుడును నియంత్రించుకునే ప్రయత్నం చేశాం. కానీ ఇది టీ20. షాట్స్ ఆడాల్సిందే. మా బ్యాటర్లు కొందరు పరుగులు రాబట్టారు. మేం క్యూరెటర్‌తో చర్చించే ప్రయత్నం చేస్తాం. అతనిపై మాకు నమ్మకం ఉంది. మా నుంచి మేం చేయాల్సింది చేస్తాం. పిచ్ స్లోగా ఉన్నా.. మా ఆటగాళ్లు అద్భుతంగా పోరాడారు. బౌలర్లు చెలరేగడంతో ఢిల్లీ 50/4కే పరిమితమైంది. ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్‌లో ఒక్కరిని ఔట్ చేసినా మాకు విజయం దక్కేది. ఈ ఇద్దరూ హై క్వాలిటీ ఇంటర్నేషనల్ ప్లేయర్స్.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.



# కృష్ణ లీల' మోషన్ పోస్టర్ అద్భుతంగా వుంది

## సినిమా తప్పకుండా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను: టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ లో హీరో నిఖిల్

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో ఓ సూపర్ నేచురల్ లవ్ స్టోరీ రూపొందుతోంది. ధన్య బాలకృష్ణన్



హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ & మాటలు– అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమాకి 'కృష్ణ లీల' అనే బ్యూటీఫుల్ టైటిల్ ఖరారు చేశారు. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ కు ముఖ్య అతిధులుగా హీరో నిఖిల్, బ్రహ్మశ్రీ ఎల్ వీ గంగాధర్ శాస్త్రి, డీవోపీ చోటా కే నాయుడు హాజరయ్యారు.

టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ లో హీరో నిఖిల్ మాట్లాడుతూ.. దేవన్ చాలా పాషన్ వున్న యాక్టర్ డైరెక్టర్. హ్యాపీడేస్ కి ముందు నేను కూడా ఒక మంచి అవకాశం కోసం తపన పడేవాడిని. దేవుడి దయవల్ల నాకు హ్యాపీ డేస్ దొరికింది. అదే దేవుడి దయవల్ల తనకి కృష్ణ లీలతో పెద్ద హిట్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మోషన్ పోస్టరు నాకు చాలా నచ్చింది. ఇందులో దేవ్ డిఫరెంట్ సేడ్స్ నాకు చాలా నచ్చాయి. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. అందరూ ఈ టీం ని సపోర్ట్ చేయాలని కోరుకుంటు న్నాను'అన్నారు

బ్రహ్మశ్రీ ఎల్వీ గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ.. జై శ్రీకృష్ణ. దేవన్ చాలా పాజిటివ్ పర్సన్. తనని చూడగానే చాలా పాజిటివ్ వైబ్ వచ్చింది. నిరంతనం ప్రయత్నంలో ఉన్న వాడే ఎప్పటికైనా ఘనవిజయం సాధిస్తాడు. దేవన్ కూడా అలాంటి ఘన విజయం ఈ సినిమాతో సాధిస్తాడనే నమ్మకం ఉంది. ఈ సినిమా రచయిత అనిల్ గారు చాలా సంస్కారవంతులు. కృష్ణ లీల చాలా అద్భుతమైన టైటిల్. ఈ సినిమా ఆల్ టైం హిట్స్ గా నిలుస్తుందని నమ్మకం ఉంది. ఈ సినిమా పాటలు విన్నాను. చాలా గొప్ప సాహిత్యం సంగీతం ఇందులో ఉన్నాయి. ఈ సినిమా చాలా గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'అన్నారు

డీవోపీ చోటా కే నాయుడు మాట్లాడుతూ... ఈ సినిమా కథ నాకు చాలా నచ్చింది. నిర్మాతలు చాలా పాషన్ తో ఈ కథని చేస్తున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. తన లాంటి యంగ్ స్టార్ ఇలాంటి అప్ కమింగ్ యంగ్ స్టార్స్ కి సపోర్ట్ చేయడం చాలా మంచి పరిణామం. దేవన్ చాలా టాలెంటెడ్. ఈ సినిమాతో తప్పకుండా అతనికి మంచి పేరు వస్తుంది'అన్నారు

హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ. అందరికీ నమస్కారం .ముందుగా నన్ను కన్న మా అమ్మానాన్నలకి కృతజ్ఞతలు. నాకు సినిమా జీవితాన్ని ఇచ్చిన మా నిర్మాతలు జ్యోత్స్న గారికి అనిల్ గారికి ధన్యవాదాలు. వారికి లైఫ్ లాంగ్ రుణపడి ఉంటాను. చోటా కె నాయుడు గారు నాకు ఇష్టమైన కెమెరామెన్. ఆయనతో కలవడానికి చాలా ప్రయత్నాలు చేశాను. ఫైనల్ గా ఆయనని కలిసి ఈ సినిమా కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. అవి మాకు చాలా హెల్ప్ అయ్యాయి. చోటా అన్నకి థాంక్యూ. ఆయనే నాకు ఇండస్ట్రీలో బ్యాగ్రౌండ్. ఈ జర్నీ ఒక మిరాకిల్ లా మొదలైంది. గంగాధర్ శాస్త్రి గారికి ఈ సినిమా కథ చెప్పాను. ఆయన నాకు విలువైన సూచనలు ఇచ్చారు. యనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. 18పేజస్ నుంచి అఖిల్ గారితో నాకు పరిచయం ఏర్పడింది. ఆయన చూసిన తర్వాత మరింత ఇన్స్పిరేషన్ వచ్చింది. ఆయన నాకు చాలా ఎంకరేజ్ చేశారు. ఈవెంట్ కొచ్చి మాకు సపోర్ట్ చేసిన నిఖిల్ అన్నకి థాంక్యూ సో మచ్'అన్నారు.

డిఓపి సతీష్ ముత్యాల మాట్లాడుతూ.. ఈ సినిమా అవకాశ మిచ్చిన డైరెక్టర్ గారికి నిర్మాతలకు థాంక్యూ సో మచ్'అన్నారు.

ప్రొడ్యూసర్ జ్యోత్స్న మాట్లాడుతూ.. గంగాధర్ శాస్త్రి గారికి, చోటా కె నాయుడు గారికి, నిఖిల్ గారికి నమస్కారాలు. మా సినిమా కృష్ణ లీల నిజంగా ఒక అద్భుతం. ప్రతి ఒక్కరినీ జీవితంలో కనెక్ట్ చేసే పాయింట్స్ ఇందులో ఉంటాయి. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుందని నమ్ముతు న్నాము'అన్నారు

స్టోరీ రైటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా మేము అనుకున్నది కాదు. అది జరిగింది .లాయర్ గా ప్రాక్టీస్ చేశాను. ప్రేమ గురించైనా యుద్ధం గురించైనా పేరు చెప్పాలంటే కృష్ణుని పేరే చెప్తాం. కృష్ణుడు మొదట ప్రేమికుడు. ఎవరైతే కరెక్ట్ గా ప్రేమించగలరో అతనికి మించి యుద్ధం చేసేవాడు ఎవరు ఉండరు . దేవన్ చాలా డెడికేటెడ్ గా పని చేశాడు. మోషన్ పోస్టర్ నాకు చాలా నచ్చింది. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.




# రాజేంద్ర ప్రసాద్ అన్నయ్య 'షష్టి పూర్తి' చూడండి ..

## డెఫినెట్ గా బావుంటుంది." – 'మాస్ మహారాజా' రవితేజ

నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్, జాతీయ ఉత్తమ నటి అర్చన కాంబినేషన్ లో రూపేష్,ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'షష్టి పూర్తి ' . పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మేస్ట్రో' ఇళయరాజా ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. ఇందులో తొలిపాటను ఆస్కార్ విన్నర్ కీరవాణి రచించగా ఇటీవల విడుదల చేశారు.సంచలన సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ విడుదల చేసిన ఈ పాటకు అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. రెండో పాటను 'మాస్ మహారాజా' రవితేజ ఆవిష్కరించి, యూనిట్ కి బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ –"మా రాజేంద్రప్రసాద్ అన్నయ్య 'షష్టి పూర్తి' చూడండి.. డెఫినెట్ గా బావుంటుంది. మంచి ఫీల్ గుడ్ సినిమా అవుతుందనిపిస్తోంది. దర్శక నిర్మాతలకు,ఆర్టిస్టులకు అందరికీ ఆల్ ది బెస్ట్ " అని చెప్పారు.

" ఇరు కనులు కనులు కలిసి మురిసె మొదటి చూపులోతొలి పిలుపు తగిలి మెరుపు మెరిసే మనసు నింగిలో "...అంటూ రెహమాన్ రాసిన ఈ పాటను ఎస్పీ చరణ్ , విభావరి ఆలపించారు. ఆ విశేషాలను దర్శకుడు పవన్ ప్రభ తెలియజేస్తూ "సినిమాలో చాలా అందమైన యుగళ గీతం ఇది. ఇళయరాజా గారు బాణీ ఇవ్వగానే నాకు 'సాగర సంగమం' లో 'మౌనమేలనోయి 'పాటలాంటి గొప్ప పాట అవుతుందనే అనుభూతి కలిగింది. ఈ ట్యూన్ కి రెహమాన్ శరవేగంతో సాహిత్యం సమకూర్చారు. ఇళయరాజా గారు ఒక్క కరక్షన్ కూడా చెప్పకుండా ఓకే చెప్పేశారు.

ఎస్పీ చరణ్,విభావరితో ఈ పాట పాడించారు. అసలు ట్యూన్ వినగానే నాదీ, రూపేష్ గారి మోహాలు వెలిగిపోయాయి. ఇక మొత్తం పాట రికార్డు అయ్యాక మా మోహల్లో వెన్నెల కురిసినంత ఆనందం. అసలు ఈ పాట రికార్డింగ్ కూడా చాలా లవ్లీ గా ,లైవ్లీ గా జరిగింది. సింగర్స్ ఎవరిదా రిన వాళ్ళు వచ్చి పాడి వెళ్లిపోకుండా ఇద్దరూ పక్క పక్కన నిలబడి ఓ ఫీల్ తో ఈ డ్యూయట్ ని ఆలపించారు. కథలో సమ్మిళితమైన ఈ పాట, ఈ సినిమాకే కొత్త అందాన్ని,అనుభూ తిని తీసుకొచ్చింది. ఈ పాట చిత్రీక రణని రాజమండ్రి లో ఈశ్వర్ నృత్య దర్శకత్వంలో తీశాం. మంచి ఎండల్లో అందరూ కష్టపడి,ఇష్టపడి ఈ పాట బాగా రావడానికి సహక రించారు. ముఖ్యంగా మా ఛాయాగ్రాహకుడు రామ్ రెడ్డి. మామూలుగానే గోదావరి అందంగా ఉంటుంది. ఇక తోట తరణి గారి కళా దర్శకత్వ నైపుణ్యం వల్ల ఈ పాటలో గోదావరి రెట్టింపు అందంతో కనిపిస్తుంది. మా హీరో హీరోయిన్లు రూపేష్,ఆకాంక్ష సింగ్ లపై ఈ పాటను చిత్రీకరించాం" అన్నారు.

# సంపూర్ణేష్‌బాబును చూస్తుంటే గర్వంగా ఉంది

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. మోహన్ మేనంపల్లి దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్‌చేయడానికి థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సాయి రాజేష్, కల్ట్ నిర్మాత ఎస్‌కేఎన్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయి రాజేష్ మాట్లాడుతూ " ఎస్‌కేఎన్ స్పీచ్ విన్న తరువాత ఎమోషన్ అయ్యాను. ఎస్‌కేఎన్ మంచి మనసు నాకు తెలుసు. ఈ సినిమాను ఎంకరైజ్ చేయడానికి తాను ఓ షోను ఏర్పాటు చేస్తానని చెప్పడం నిజంగా గొప్ప విషయం. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి. నాకు సంపూ ఉన్న అనుబంధం ప్రత్యేకమైనది. సంపూతో నేను సినిమా తీసి 13 ఏళ్లు అయ్యింది. హృదయకాలేయం సూపర్‌హిట్ తరువాత సంపూ నన్ను ఆర్థికంగా చాలా ఆదుకున్నాడు.నాకు ఓ కారు, ఇల్లును తాను పెద్ద మొత్తంలో అడ్వాన్స్ కట్టి ఇప్పించాడు. నాకు సంపూ ఎప్పుడూ తోడుగా ఉన్నాడు. సినిమా ఎన్నో మ్యాజిక్కులు చేస్తుంది. సంపూను చూస్తే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. తాను సంపాదించుకున్న డబ్బులో అందరికి సహాయం చేస్తుంటాడు. సంపూ నా దృష్టిలో స్టార్. ఏ రోజుకైనా మా ఇద్దరం ఒకరికొకరం ఉంటాం. ఈ సినిమా సంపూ కెరీర్‌లో మంచి విజయం సాధించాలి' అన్నారు. ఎస్‌కేఎన్ మాట్లాడుతూ " చిన్న సినిమాను ప్రమోషన్ చేయడానికి వచ్చిన మీడియాకు థ్యాంక్స్. నాకు సంపూ అంటే చాలా ఇష్టం. అందుకే ఈ ఫంక్షన్‌కు వచ్చాను. సంపూకు సాయిరాజేష్ అంటే చాలా ఇష్టం. అందరూ చేస్తున్న ప్రయత్నం విజయంవంతం కావాలి. ఈ సినిమాతో సంజోష్‌కు కూడా బ్రేక్ రావాలి. కంటెంట్ నమ్మి తీసిన ఈ సినిమా ఆడితే మంచి కిక్ వస్తుంది. చిన్న సినిమాలను బాగుండాలని,ఆడా లని కోరుకునే వ్యక్తిని నేను. ఇలాంటి ఫంక్షన్‌లకు రావడం నేను గౌరవంగా భావిస్తున్నాను. సీనియర్ నటుడు బాబుమోహన్ ఈ సినిమాలో చేయడం హ్యాపీగా ఉంది. ఈ సోదరా సినిమా పవన్‌కల్యాణ్ బ్రో సినిమాలా ఘన విజయం సాధించాలని, అందరికి మంచి గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను నేను థియేటర్‌లో ఒక షో బుక్ చేసుకోని మా ఫ్రెండ్స్ అందరికి చూపిస్తాను. ఇలాంటి చిన్న సినిమాలను నా వైపు నుంచి ప్రోత్సాహించాలనే బాధ్యత వల్ల ఈ నిర్ణయం తీసుకుంటున్నాను' అన్నారు. బాబు మోహన్ మాట్లాడుతూ " ఈ సినిమాను ఓ పిక్నిక్‌లా చేశాం. మంచి కుటుంబ అనుబంధాలతో ఈ సినిమా ఉంటుంది. అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది. చక్కని ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఇది. ఈ సినిమాను అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. నేను ఇంతకు ముందు ఎన్ని పాత్రలు చేసినా, అన్ని కామెడీ పాత్రలు ఒకదానికొకటి సంబంధం ఉండదు. సోదరాలో కూడా నా పాత్ర ఏడిపిస్తుంది. అందరి హృదయాలకు హత్తుకుంటుంది. చక్కని, కథ, కథనాలతో, మంచి నటులతో చేసిన సినిమా చూసి అందరూ ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ "ఈ వేడుక చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన సాయి రాజేష్ ఈ వేడుకకు రావడం హ్యాపీగా ఉంది. అప్‌డేట్ అయిన తమ్ముడు, అమాయకుడైన అన్న మధ్య జరిగే స్వచ్ఛమైన కథ సోదరా. ఇప్పటి వరకు ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. ఇది నేను రియల్‌లైఫ్‌లో ఎలా ఉంటానో అలాంటి పాత్ర ఇది.



# మార్క్ శంకర్ ఆరోగ్యం పై స్పందించిన మెగాస్టార్ చిరంజీవి

మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు. రేపు హనుమత్ జయంతి, ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయా ఊళ్ళల్లో, ఆయా ప్రాంతాల్లో మార్క్ శంకర్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ మా కుటుంబానికి అండగా నిలబడి ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారు, ఆశీస్సులు అందచేస్తున్నారు. నా తరపున, తమ్ముడు కళ్యాణ్ బాబు తరపున, మా కుటుంబం యావన్మంది తరపున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అంటూ ఎక్స్ లో పోస్ట్ పెట్టిన మెగాస్టార్ చిరంజీవి.

# ఓదెల 2' లో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ వున్నాయి

## చాలా గ్రాండ్ స్కేల్ నిర్మించాం

## ఇది ఆడియన్స్ కి మంచి థియేట్రికల్ ఎక్స పీరియన్స్ ఇచ్చే సినిమా: నిర్మాత డి మధు

తమన్నా భాటియా హైలీ యాంటిసిపే టెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి మధు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'ఓదెల 2' ప్రాజెక్ట్ ఎలా మొదలైయింది?**

–ఓదెల ఫస్ట్ పార్ట్ నేను సంపత్ నందిగారికి తెలియకుండానే చూశాను. చూసి చాలా ఎక్సైట్ అయ్యాను. అనుకోకుండా సెంపత్ నందిగారే ఓదెల2 కథని నాతో చెప్పడం జరిగింది. నాకు కంటెంట్ చాలా నచ్చింది. అలా ప్రాజెక్టు మొదలైంది.

**మీరు సినిమాల్లోకి రావడానికి స్ఫూర్తి?**

–నాకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఫ్యాషన్ ఉంది. కమర్షియల్ గా కాకుండా సినిమాపై పాషన్ తోనే ఇండస్ట్రీలోకి వచ్చాను.

**సంపత్ నంది గారితో మీ కొలాబరేషన్ ఎలా ఉంది?**

–సంపత్ నంది గారితో నాకు మంచి వేవ్ లెంత్ కుదిరింది. భవిష్యత్తులో ఆయనతో మరిన్ని ప్రాజెక్ట్స్ చేయాలని ఉంది. ఒక మంచి ప్రాజెక్టు రావాలంటే ఒక మంచి అండర్ స్టాండింగ్ ఉండాలి. అలాంటి అండర్ స్టాండింగ్ నాకు సంపత్ నందిగారికి మధ్య ఉంది.

**తమన్నా గారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

– తమన్నా గారు అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఫస్ట్ లుక్ తోనే ఆ క్యారెక్టర్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ కథ విషయంలో తమన్నా గారు చాలా ఎక్సైట్ అయ్యారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. ఏప్రిల్ మే ఎండల్లో చెప్పులు లేకుండా షూటింగ్ చేశారు. కరెక్ట్ టైంలో కరెక్ట్ కథ ఆమె దగ్గరకు వెళ్లిందని నేను నమ్ముతున్నాను.

**ప్రమోషనన్స్ ని చాలా డిఫరెంట్ ప్లాన్ చేయడానికి కారణం?**

–నాకు మొదటి నుంచి ఏదైనా వెరైటీగా చేయాలని ఉంటుంది. కాశీలో ఈ సినిమాని లాంచ్ చేశాం. అలాగే మహా కుంభమేళాలో టీజర్ ని లాంచ్ చేసాం. చాలామంది అది రిస్క్ తో కూడుకున్న వర్క్ ఏమో అనుకున్నారు. అయితే ఎక్కడైతే రిస్క్ ఉంటుందో అక్కడే సక్సెస్ ఉంటుందని ఉంటుందని నా అభిప్రాయం.

– నేను సినిమాలపై పాషన్ తో ఇండస్ట్రీలోకి వచ్చాను. మంచి కథలు కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్టెడ్ గా చేయాలనేదే నా ప్రయత్నం.

**మీరు కథ వైపు నుంచి ఏవైనా సజెషన్స్ ఇస్తారా?**

–కచ్చితంగా కథ గురించి మాట్లాడుకుంటాం. చాలా డిస్కషన్స్ జరుగుతాయి. అలాంటి డిస్కషన్ జరిగాయి కాబట్టే ఈ సినిమా అంతా గ్రాండ్ గా వచ్చింది. తప్పకుండా నేను సెట్స్ కి వెళ్తాను. సినిమా అవుట్ పుట్ విషయంలో ఎక్కడ రాజీపడకుండా సినిమాని గ్రాండ్ స్కేల్ లో నిర్మించడం జరిగింది.

**సూపర్ నేచురల్ పవర్స్ ఉన్నాయని మీరు నమ్ముతారా?**

–నమ్మాము కాబట్టే సినిమా తీశాం( నవ్వుతూ)

–ఈ సినిమా కథ లాజికల్ గా ఉంటుంది. ప్రతి దానికి ఒక ఆధారంతోనే చూపించడం జరిగింది. ఇందులో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అవన్నీ కూడా ఆడియన్స్ ని చాలా సర్ప్రైజ్ చేస్తాయి.

**మ్యూజిక్ గురించి?**

–అజినీస్ లోక్నాథ్ ఈ జోనర్ కి పర్ఫెక్ట్ మ్యూజిక్ డైరెక్టర్. చాలా అద్భుతమైనటు వంటి మ్యూజిక్ ఇచ్చారు. బ్యాగ్రౌండ్ స్కోరు చాలా పవర్ ఫుల్ గా ఉంటుంది.

–సౌందర్ రాజన్ గారు చాలా అద్భుతమైనటు వంటి విజువల్స్ ఇచ్చారు.

**ఈ సినిమాలో చాలామంది యాక్టర్స్ ఉన్నారు కదా.. మీకు ఎవరి పర్ఫార్మెన్స్ బాగా నచ్చింది?**


–ఈ కథలో ప్రతి పాత్రకి ఇంపార్టెన్స్ ఉంటుంది. తమన్నా గారు ఎక్స్ట్రార్డినరీ పెర్ఫార్మర్. వశిష్ట గారి క్యారెక్టర్ కూడా చాలా బాగుంటుంది. ఆ రెండు క్యారెక్టర్స్ మధ్య టగ్ ఆఫ్ వార్ లా ఉంటుంది. అలాగే మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ హెబ్బా.. ఈ పాత్రలన్నీ కూడా చాలా బాగుంటాయి. ప్రేక్షకులు పాత్రలతో లీనం అయిపోతారు.

**మీరు ఎలాంటి కథలు చేయడానికి ఇష్టప డతారు**

–నేను ప్రతి కథలో ఎమోషన్ చూస్తాను. మంచి ఎమోషన్ అన్న కథలు తీయాలని ఉంది. నేను చేసిన పంచతంత్ర కథలల్లో కూడా ఎమోషనే ప్రధాన ఆకర్షణగా వుంటుంది. అలాగే లేడీ ఓరియంటెడ్ కథలు కూడా నాకు ఇష్టం.

**గ్రాఫిక్స్ ఎలా ఉండబోతున్నాయి?**

–ఇందులో గ్రాఫిక్స్ కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. పంచభూతాల కాన్సెప్ట్ ని గ్రాఫిక్స్ లో చూపించడం జరిగింది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా బడ్జెట్ గురించి మేము ఆలోచించలేదు. ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలి ఒక మంచి సక్సెస్ ని అందుకోవాలని పాషన్ తో చేసాం.



# వేసవిలో విడుదలకు సిద్ధమవుతోన్న 'హరి హర వీరమల్లు'

<

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఈ చిత్రం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. చిత్ర నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ప్రస్తుతం రీ-రికార్డింగ్, డబ్బింగ్ మరియు వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా రూపొందిస్తున్నారు, ప్రతి సౌండ్‌ను చక్కగా ట్యూన్ చేస్తున్నారు మరియు విజువల్ ఎఫెక్ట్స్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. చిత్ర బృందం ఎక్కడా రాజీ పడకుండా, ప్రపంచం మెచ్చే గొప్ప చిత్రంగా మలచడానికి కృషి చేస్తోంది. ఈ వేసవిలో వెండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది.




దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ గత ఏడు నెలలుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఎడిటింగ్ మరియు వీఎఫ్ఎక్స్ మొదలుకొని మిగిలిన షూటింగ్ ను పూర్తి చేయడం వరకు ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేలా చేయడంలో జ్యోతి కృష్ణ పాత్ర కీలకం.

చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. అగ్ని లాంటి ఆవేశం, న్యాయం చేయాలనే ఆలోచన ఉన్న యోధుడిగా.. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్ లో పవర్ స్టార్ కనిపించ నున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించ డంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవు తున్నారు. ఇది కేవలం కథ కాదు.. ఇది ఒక విప్లవం. న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు.

'హరి హర వీరమల్లు' చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ప్రేక్షకుల్లో నెలకొన్న భారీ అంచనాల నేపథ్యంలో ఈ చిత్రం సంచలన వసూళ్లు రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకులు. కరోనా మహమ్మారి మరియు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ.. చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం. జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా 'హరి హర వీరమల్లు' సినిమాని పూర్తి చేస్తున్నారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొ ట్టినాదిరో' గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు.
యానిమల్, డాకు మహారాజ్ చిత్రాలతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. ప్రతినాయక పాత్రలో మరోసారి తనదైన ముద్ర వేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం, మే 9న బాక్సాఫీస్ దగ్గర గర్జించనుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756

## మన్నే ఆత్మీయ బంధువులు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాలో మన్నే ఆత్మీయ బంధువులు మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేసే సందర్భం, వర్గీకరణ జరిగిన సందర్భంగా శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు లను ఈ రోజు కలవడం





జరిగింది.ఇందులో భాగంగా మంత్రివర్యులు మీ మన్నే కులం అందురు మంచి ఉన్నత స్థాయి లో ఉండాలని చెప్పారు .అలాగే త్వరలో నోటిఫికేషన్లు వస్తాయి మీ మన్నే కులానికి ప్రత్యేకంగా యువకులకు కోచింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే మీరు ఉన్నత స్థాయి చేరుకోవాలని మీ జాతి నీ వృద్ధి చేసుకోండి అని మన్నే వర్గీయులకు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా వివిధ జిల్లాల నుండి రావడం జరిగింది.రాష్ట్ర స్థాయి కమిటీ నుండి రావడం జరిగింది,మన్నే సుధాకర్ సాయిబాబా యాదగిరి శంకర్ నాగభూషణం సంగారెడ్డి జిల్లా నుండి మన్నే నారాయణ మన్నే వెంకట్ మన్నే శ్రీనివాస్ శివ రంగయ్యగోవర్ధన్ నాగరత్నం బాలరాజు ఈశ్వర్ మన్నే రాజేందర్ రాజశేఖర్ సుధాకర్ మన్నే బుచ్చయ్య భీమ్ పవన్ మన్నే శంకర్ మల్లేశం చక్రధర్ మధుఅశోక్ శ్రీహరి భారత్ రాజురమేష్ పద్మ రావు,తదితరులు అందరు పాల్గొన్నారు.

## 25 లక్షలతో చేపట్టిన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

అల్వాల్ ఏప్రిల్ 11 (సాక్ష్యం న్యూస్):
వెంకటపురం డివిజన్ పరిధిలోని సన్‌రైజ్ కాలనీలో రూ: 25 లక్షలతో చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులను ప్రారంభించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి



రాజశేఖర్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు నాగేశ్వరరావు, భాస్కర్, ప్రదీప్, బలరాం, దమయంతి, మురళి, హేమంత, ప్రవీణ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, రమేష్, ప్రభాకర్, మోసిన్, రాము, జలంధర్, విజయషేకర్, రాజు, రమేష్, రామకృష్ణ, అమ్రుతా, అశోక్, జానార్ధన్, కన్న, సదానంద్, వీరేష్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడికి 51000 వేలు విరాళం అందజేసిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట్ మండల కేంద్రంలోని లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో కురుమ



సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడి కి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 51,000 వేల రూపాయిలు విరాళం అందజేశారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తమాట్లాడుతూఈ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు అయినా నా వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వి,కుమార్ , ఆర్, శ్రీకాంత్ రెడ్డి బి.ఆంజనేయులు యూ.రవి వి.ప్రశాంత్ రెడ్డి కృష్ణ బి.ఆంజనేయులుయూ.ఆంజనేయులు మల్లయ్య కుమార్ జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రవి రామ్ రెడ్డి శివులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజ స్తంభం ఏర్పాటుకు విరాళం అందజేసిన మాజీ జెడ్పీటీసీ

సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట్ మండల కేంద్రంలోని లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో హనుమాన్ ఆలయం ముందు ధ్వజ స్తంభం ప్రతిష్టపన మహోత్సవానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త విచ్చేశారు. ఈ సందర్భంగా ధ్వజ స్తంభం కోసం 21000 వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎటువంటి కార్యక్రమానికి అయిన నా వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వి, కుమార్ ఆర్, శ్రీకాంత్ రెడ్డి బి.ఆంజనేయులు యూ.రవి వి.ప్రశాంత్ రెడ్డి కృష్ణ బి.ఆంజనేయులుయూ.ఆంజనేయులు మల్లయ్య కుమార్ జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రవి రామ్ రెడ్డి శివులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయానికి ఆధ్యుడు పూలే

### బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్

నర్సంపేట, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
సామాజిక న్యాయానికి ఆధ్యుడు పూలే ఆలోచనలను స్ఫూర్తిదాయకమని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ , రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ నేతృత్వంలో, ఇంచార్జ్ వంగ రవి యాదవ్ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని మేరు సంఘ భవనంలో పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించారు. పూలే దంపతులకు పూలమాలలు సమర్పించి ,బీసీలకు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదామని ప్రతిజ్ఞ పూనారు . ఈ ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన బి.ఆర్ అంబేద్కర్ ,పూలే గ్రహించిన సామాజిక అసమానతలను రూపుమాపే విధంగా చర్యలు తీసుకున్నారని వర్ణించటం, పూలేను తన గురువుగా భావించటం,భావితరాల పట్ల అంబేద్కర్ దార్శనికతకు నిదర్శనం అన్నారు. పూలే సమాజం కోసం సర్వము పరిత్యాగం చేయటం, తన భార్యకు సైతం విద్యాభ్యాసం కల్పించి తద్వారా మహిళా వికాసానికి ఉద్ధరణకు బాసటగా నిలబడటం జ్యోతిరావు పూలే కీర్తి ప్రతిష్టలకు శాశ్వతం చేశాయని కొనియాడారు . సామాజిక న్యాయానికి ఆద్యుడు అయిన పూలే ఆలోచనలను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా అనుసరించాలని చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42శాతం అవకాశాలకు,4 శాతం జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి అప్పచెప్పటం



ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు ,లోకాయుక్త , సీఎం ఓ ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీల కేటాయింపులు, ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తార్కాణం అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిసి, ఎస్సి , ఎస్టీలపై పాశుపతస్త్రంగా సంధించగా అట్టి బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం,ఆ బిల్లుకు తెలంగాణలో అమలు చేయడం, బిసి ఎస్సి, ఎస్టీల అవకాశాలను హరించటం దయనీయమన్నారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా బిసి క్షేత్రస్థాయి న్యాయకత్వాన్ని నిర్మాణాన్ని గావించడం నర్సంపేటలో ప్రారంభించామని, త్వరలోనే ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కమిటీలను నియమించి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి బీసీలను సిద్ధం చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా లేకపోవడం దారుణమని ఇది దోషం మహిళలకి చైతన్య వంతం చేసి క్షేత్రస్థాయిలో ఉద్యమిస్తాం అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ముంజల రాజేందర్ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో త్వరితగతిన కమిటీల నిర్మాణం పూర్తి చేసి త్వరలోనే రాష్ట్రస్థాయి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామన్నారు. వంగ రవి యాదవ్ ను నర్సంపేట ఇన్చార్జిగా నియమిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమానికి గండి వీరేందర్, వంగ రవి యాదవ్ , వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి ,మేరు సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్, గౌరవ సలహాదారులు రామగిరి యాదగిరి స్వామి , మహబూబాబాద్ జిల్లా నాయకులు శ్రీధర్ హన్మకొండ జిల్లా ఇంచార్జ్ గోవిందుల జనార్దన్ , ముంజాల సదానందం , సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు వివిధ సంక్షేమ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి బాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి భాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి విజయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, కుల సంఘాల నాయకులు కామా సంజీవరావు, కిషన్ నాయక్ బోద లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, సాయికుమార్, పింద్రాల రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ కార్యక్రమాలను ముందంజలో ఉంచాలి

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ రవి రాథోడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
జాతీయ కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, అసంక్రమిత వ్యాధులు, విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,ట్యూబర్ క్లోసిస్, లెప్రసీ, హెచ్ఐవి ఎయిడ్స్, కార్యక్రమాలను ముందంజలో ఉంచాలని హెల్త్ స్టాఫ్ అందరూ వేసవికాలంలో ప్రతి సెంటర్లో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ కార్నర్స్ సమకూర్చుకోవాలని, మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి

సికింద్రాబాద్, ఏప్రిల్ 11(సాక్ష్యం):
మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మల్లాపూర్ కోఆర్డినేటర్ ఇంచార్జ్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్, పీజీ సుదర్శన్, దంతురి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్ గౌడ్, బెల్లం గట్టయ్య, మెరుపుల బాలరాజ్ గౌడ్, పర్వతాలు, ఫస్యుద్దీన్, మనోహర్ జోష్, శ్రీనివాస రెడ్డి,ఎస్వీ. కిట్టు,వర్మ, శ్రీనివా రెడ్డి, పంజలా శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, సతీష్, కళావతి, నిర్మల రెడ్డి, ముజీబ్, ఫెరోజ్, వినేష్ యాదవ్,ప్రవీణ్ గౌడ్, అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
మద్దూర్ మండల కేంద్రంలో రేబర్తి సలాపురం మద్దూరు శుక్రవారం రోజున గ్రామాల్లో మండలాధ్యక్షుడు మేక మల్లేశం గారు ముఖ్య అతిధులు మండల్ ఇన్చార్జ్ ఆలేటి సిద్ది రామయ్య చేర్యాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి బోయిని శ్రీనివాస్ మద్దూరు మండల ఉపాధ్యక్షులు ముత్యాల మనోహర్ ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి మండల్ కమిటీ సభ్యులు దొంతి రాజిరెడ్డి బూరుగు శంకర్ సర్పంచులు బొమ్మగోని శివయ్య గౌడ్ రామడుగు బాలరాజు కూరెల్ల బాలయ్య గౌడ్



మాజీ ఎంపిటిసిలు ఈరి రాజేశ్వర్ రెడ్డి వేల్పుల యాదగిరి మండల మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలిత యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యం మహేష్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి వీరేందర్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఎర్రబచ్చుల శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చుల శ్రీనివాస్ బంగారం శ్రీనివాస్ వేల్పుల ప్రకాశం గట్టు బాల్ నర్సయ్య మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు. సత్తయ్య మహమ్మద్ తాజ్ భాయ్ వాసిబాయ్ ముంతాజ్ కృష్ణారెడ్డి పుల్లూరు రాజు మల్లేశం శ్రీశైలం కనక చంద్రం గొట్ట భూపతి రెడ్డి బచ్చుల బాలరాజ్ పాకాల ప్రవీణ్ బత్తిని రమేష్.రాజు. ఎర్ర మల్లయ్య ఎర్ర భాస్కర్ ఎండి ముజాహిద్ రాఘవేంద్ర రెడ్డి కామెడీ మైపాల్ రెడ్డి నరసింహారెడ్డి వగలబోయిన మంజుల ఎర్ర ఎమ్మెయ రాగరెడ్డి నరేష్.ఉమేష్.రవి.రఘునందన్ రెడ్డి. జావిద్ కనకరాజు.సుమన్. రఘు.రమేష్. హనుమారెడ్డి.ఎర్రబచ్చుల బాలయ్య.సురేష్.నీల నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

సాక్ష్యం న్యూస్ , శివంపేట:
బిఆర్ఎస్ పార్టీ ఈనెల 27న వరంగల్ నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభకు దండుల తరలి వెళ్దామని మండలంలోని పార్టీ శ్రేణుల కు అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సీపీఎం వినతి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ పట్టణంలోని ఇందిరమ్మ బాణాపురం కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు లో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని భువనగిరి పార్లమెంటు మెంబర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి సిపిఎం బృందం శుక్రవారం రోజున కలెక్టరేట్లో కలిసి సమస్యను వివరించడం జరిగింది. ఈ



సందర్భంగా స్పందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా దిశా సమీక్ష సమావేశంలో అధికారుల సమక్షంలో సంబంధిత నేషనల్ హైవే అధికారులతో మాట్లాడానాని ఎన్ హెచ్ అథారిటీ ఈ ఎన్ సి కి కూడా సిఫారసులు చేస్తానని కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకుపోతానని వారు తెలిపారు. ఇదే విషయాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి వైస్ చైర్మన్ కంచ రాములు, కాంగ్రెస్ నాయకులు జయ మల్లేశం లు కూడా ఎంపీ గారికి తెలిపారు. ఎంపీ ని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ పాల్గొన్నారు.

## మరిపెడ హైస్కూల్లో జ్యోతిరావు పూలే కు ఘన నివాళి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ లోజ్యోతిరావు పూలే 199 వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు, పూలే చిత్రపటానికి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారత దేశంలో ఒక గొప్ప సామాజిక సంస్కర్త, విద్యావేత్త, రచయిత, ఉద్యమకారుడని, ఆయన ముఖ్యంగా అణగారిన




వర్గాల హక్కుల కోసం పోరాడారని, ఆయన జీవితంలో చేసిన ముఖ్యమైన సేవలు, మహిళా విద్యకు పునాది, శూద్రులు, అతిశూద్రులకు విద్యా అవకాశం, విధవల కోసం ఆశ్రమాలు, బాల్యవివాహ వ్యతిరేకం, సత్యశోధక సమాజ స్థాపనతో సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఉద్యమించారని, ఆయన రచించిన గులాం గిరి అనే గ్రంథం అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, రమేష్ రెడ్డి, శౌరి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, బాబురావు, అనిత, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడిన పోలీసులను సన్మానించిన బీజేపీ నాయకులు!!

సాక్ష్యం న్యూస్ , శివంపేట:
శివ్వంపేట మండల పరిధిలోని దేవమ్మతాండా కి చెందిన లున్సావత్ రాజు ఆత్మహత్యకు పాల్పడయితే,వారి కుటుంబం.100 కి డయల్ చేయ్యండం జరిగింది.ఇ కాల్ రిసివ్ చేసిన హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి ఫోన్ కాల్ ద్వారా ఎస్సై ఆదేశంతో సకాలంలో ఘటన ప్రాంతానికి చేరి కోమలో ఉన్నా



రాజు ని విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ నాయక్ సిపిఆర్ ద్వారా ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన సందర్భంగా శివ్వంపేట మండల భారతీయ జనతా పార్టీ తరపున పోలిస్ సిబ్బంది ని సన్మానించడం జరిగింది.ఇ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వెంకన్న గారి కోండల్ రావు, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు షాబర్తీ గిరి, సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ కుమార్,గౌడిగూడెం ప్రభు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దె శివయ్య కుటుంబానికి చింతల ఆర్థిక సాయం

సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట్ మండలం పోతుల బొగుడ గ్రామానికి చెందిన గద్దె శివయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు చింతల కరుణాకర్



రెడ్డి 5000/–లు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాల్కని శివకుమార్ గౌడ్, పత్రాల స్వామి గౌడ్, మానేపల్లి బాబు, మానేపల్లి కిరణ్, గద్దె నర్సింలు, గద్దె పోచయ్య, గడ్డం బాలనర్సియ్యా, దాసరం సురేష్, మానేపల్లి రాము, కుశం బిక్షపతి, కొల్చేమే వెంకటేష్, కుమ్మరి రమేష్, కొల్చేమే దుర్గేష్, సీకేర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎస్ కె తాజుద్దీన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డు కూన్య తండా లో పట్టణ అధ్యక్షులు ఎస్.కె తాజుద్దీన్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదల కోసం పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందువలనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేస్తూ,అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా,పంటల భీమా పథకాలను,రైతన్నలు అందుకుంటున్నారని.రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు ఉన్నారు.



## ఊపిరి పీల్చుకున్న స్టాక్ మార్కెట్లు

### లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

ముంబై,ఏప్రిల్11(సాక్ష్యం): దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేయడంతో ట్రేడర్ల ఉత్సాహంతో స్టాక్ మార్కెట్లు భారీ లాభాలలో ముగిసాయి. ట్రంప్ ప్రభుత్వం అదనంగా విధించబోయే ప్రతీకార సుంకాలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు– ప్రకటించడంతో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఇదివరకు ట్రంప్ 60 దేశాలపై అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై అదనపు సుంకాలను విధించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ట్రంప్ ప్రభుత్వం ఈ సుంకాల అమలును జూలై 9వ తేదీ వరకూ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటన ట్రేడింగ్ ప్రారంభానికి ముందే రావడం వల్ల, మార్కెట్ ఆరంభంలోనే లాభాలవైపు దూసుకెళ్లింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పుడు సెన్సెక్స్ 74835 పాయింట్ల వద్ద పాజిటివ్‌గా మొదలు కాగా.. ఇంట్రాడేలో కనిష్ఠంగా 74,762 పాయింట్ల వద్ద, గరిష్ఠంగా 75,467 పాయింట్ల వరకు వెళ్లింది. ఇక మార్కెట్ ముగిసే సమయానికి 1,310 పాయింట్ల భారీ లాభంతో 75,157 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ కూడా 430 పాయింట్ల లాభంతో 22,828 వద్ద ముగిసింది.ఈ రోజు ట్రేడింగ్‌లో మెటల్ సూచీ అత్యధికంగా 4 శాతం పెరగగా.. హిందాల్కో, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, కోల్ ఇండియా, జియో ఫైనాన్షియల్ వంటి కంపెనీలు అత్యధిక లాభాలను నమోదు చేశాయి. వీటితోపాటి ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ, –టె–లికాం, ఫార్మా రంగాలు కూడా భారీ లాభాలలో ముగిసాయి. మొత్తంగా చూస్తే, ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ తాత్కాలిక నిర్ణయం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచింది. అదనపు సుంకాల వాయిదా నిర్ణయం వల్ల ప్రపంచ మార్కెట్లపై ఒత్తిడిని తగ్గించి, దేశీయ మార్కెట్లకు ఉపిరిలా పనిచేసింది.

### విద్యాహక్కు చట్టం అమలుపై విచారణ

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): విద్యాహక్కు చట్టం అమలుపై దాఖలైన పిల్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలోని ప్రైవేటు–పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని సామాజిక కార్యకర్త తాండవ యోగేశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆర్‌టీఈ వచ్చి 16 ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యాహక్కు చట్టం అమలులో ఉందని గుర్తుచేశారు. దీని ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు– పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని పిటిషనర్ కోరారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం అందిస్తున్నాం**

**ఆధ్యాత్మిక, పర్యటక ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం అభివృద్ధి**

**స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**మంత్రి, ధనసరి అనసూయ (సీతక్క) వెల్లడి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం అన్నారు, శుక్రవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు, ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు,
ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు, కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు, శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు, ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు, అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతారాంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,వాటర్ బాటిల్స్ ను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రునాయక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధునిక యుగ వైతాళికుడు , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్యస్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిభా పూలే అన్నారు. ఆయన 198 వ జయంతి ని పురస్కరించుకుని మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు.విద్య అందరికీ అందాలని ఆనాడే పాఠశాలలను ప్రారంభించి మహిళల విద్య కోసం తన సతీమణి అయిన సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలుగా మహిళలకు విద్యను బోధించడం జరిగిందన్నారు.విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి భావిభారత పౌరులుగా తయారు అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ నిర్వాహకులు,సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్ గౌడ్,సందీప్,సారిక బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబొయిన ఐలమల్లు మండల కాంగ్రెస్ నాయకులు తాజుద్దీన్,అఫ్జల్ తదితరులు పాల్గొన్నరు.



## దాహం తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు

**సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):
వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు జన వికాస సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి అన్నారు.శుక్రవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మర్రిగూడెంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అలువాల సాయి దీపక్ తాత




భద్రయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజు ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామాలలో జన వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల యాదగిరి, దుస్స బాబు,భాస్కర్, అజయ్ కుమార్,నాగు, శ్రీనివాస్,సంస్థ సహా ఆర్డినేటర్ జజ్జూరి వాణి, డోనికేన ఉపేంద్ర, గ్రూప్ సభ్యులు ఉష, సమ్మక్క, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకండి

### డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రనాయక్

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్):





మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని శ్రీ గణపతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, రాంపురం గ్రామంలోని జీవనజ్యోతి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. హమాలీలకు క్వింటాకు 45 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని 45 రూపాయలకు మించి ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఎవ్వరు కూడా చెల్లించవద్దని అన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/–రూపాయలు,బి గ్రేడ్ ధాన్యానికి 2300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు.సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఐకెపి కేంద్రం సిబ్బంది,రైతులు, హమాలీలు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందజేసి ఆదుకుంటుందన్నారు..వర్ష సూచనలు ఉన్నాయి కావున ధాన్యం కొనుగోలు సెంటర్ వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏ రజిత శ్యామ్, కమిటీ సభ్యులు ధనమ్మ,స్వప్న,కవిత,స్వరూప, గండి మంజుల,సైదులు,
వెంకటమ్మ,స్వరూప,గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం, అధికారులు అగ్రికల్చర్ ఏవో వీరా సింగ్,ఏపీఎం రాములు నాయక్, ఏఈఓ శృతి,కాంగ్రెస్ నాయకులు కోట వేంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,జీవన జ్యోతి కమిటీ సభ్యులు పసుపులేటి శోభాల అలవాల ముత్తమ్మ కార్యదర్శి, జ్యోతి,నీలమ్మ,పట్ల బాలమణి,లలిత,యాదగిరి, గంగరాజు,శ్రీను,వెంకన్న, సంజీవరెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రగతి సాధ్యమని గుర్తించిన పూలే

### జయంతి సందర్భంగా కార్యదర్శి నివాళి

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): విద్యతోనే ప్రగతి సాధ్యమని భావించి మహాత్మా జ్యోతి బా పూలే బడుగు, బలహీన వర్గాల విద్య కు ఎంతో ప్రాధ్యానత ఇచ్చారని, ఆయన చూపిన బాట నేటికి అనుసరణీయమని మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, కొనియాడారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సంక్షేమ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ జాయింట్ సెక్రటరీ జి. తిరుపతి, డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేంద్రనగర్ బాలికల గురుకుల పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో జ్యోతి బా పూలే దంపతుల సేవలను సైదులు గారు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన సుచించారు.
మహిళల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అన్నారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఆయన చెప్పిన అంశాలు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. కుల వివక్షను, సమాజంలో అసమాతనలను పారదోలేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసిన జ్యోతిబా పూలే బాలిక విద్య కు ప్రాధాన్యత ఇస్తూ తన భార్య సావిత్రి బా పూలే గారికి చదువు చెప్పడంతో పాటు ఆమె ద్వారా వందలాది మంది బాలికలకు విద్యను అందించారని ఆయన గుర్తుచేశారు. బాలికల కోసం మొదట పాఠశాలలు ఏర్పాటు– చేసిన ఘనత వారిదే, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి విద్యను అందించడానికి విశేష కృషి చేస్తోందన్నారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ చదువుతో పాటు– వారి ప్రతిభాపాటవాలు గుర్తించి క్రీడారంగాల్లో శిక్షణ ఇస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని సైదులు గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి. అనిత, ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలి

### ఓయూలో భారీ ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 11(సాక్ష్యం):
తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ కోరుతూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ఆర్ట్స్ కాలేజీ నుండి ఉస్మానియా యూనివర్సిటీ వరకు ర్యాలీ నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అందరు యూనివర్సిటీ పదవులకు రాజీనామా పత్రాలను సమర్పించి తమ నిరసనలు వ్యక్తపరిచారు. ప్రభుత్వానికి యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి యూనివర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే నిరవధిక సమ్మె ద్వారా యూనివర్సిటీ లలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ టి.తిరుపతి, డాక్టర్ వినీత పండే, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్. డాక్టర్ రామలింగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా అభివృద్ధికి కృషి చేయండి

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్: సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, డీఆర్డీఏ వసంత లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ ఛైర్మన్ కడియం డా. కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని వారందరూ శుక్రవారం రోజున కలిసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, సమీక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ ఛైర్మన్ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ఒక్కసారి కూడా దిశ సమావేశం నిర్వహించలేదని, ఇక పై నిరంతరం దిశ సమావేశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాలసదన్ లో మహిళల పట్ల ప్రత్యేక పర్యవేక్షణతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ జెండర్లకు వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. విద్య, వైద్యం, కరెంటు, మంచినీరు, రైతుల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు నాలాల మరమ్మతులపై చర్యలు చేపట్టాలని, అప్పుడే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రాణాలు కాపాడిన పోలీసులను సన్మానించిన బీజేపీ నాయకులు!!

సాక్ష్యం న్యూస్ , శివంపేట: శివ్వంపేట మండల పరిధిలోని దేవమ్మతాండా కి చెందిన లున్నావత్ రాజు ఆత్మహత్యకు పాల్పడయితే,వారి కుటుంబం.100 కి డయల్ చెయ్యండం జరిగింది.ఇ కాల్ రిసివ్ చేసిన హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి ఫోన్ కాల్ ద్వారా ఎస్సై ఆదేశంతో సకాలంలో ఘటన ప్రాంతానికి చేరి కోమలో ఉన్నా రాజు ని విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ నాయక్ సిపిఆర్ ద్వారా ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన సందర్భంగా శివ్వంపేట మండల భారతీయ జనతా పార్టీ తరపున పోలిస్ సిబ్బంది ని సన్మానించడం జరిగింది.ఇ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వెంకన్న గారి కోండల్ రావు, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు షాబర్తి గిరి, సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ కుమార్,గౌడిగూడెం ప్రభు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దె శివయ్య కుటుంబానికి చింతల ఆర్థిక సాయం

సాక్ష్యం న్యూస్, శివంపేట: శివంపేట్ మండలం పోతుల బొగుడ గ్రామానికి చెందిన గద్దె శివయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు చింతల కరుణాకర్ రెడ్డి 5000/-లు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాల్కని శివకుమార్ గౌడ్, పత్రాల స్వామి గౌడ్, మానేపల్లి బాబు, మానేపల్లి కిరణ్, గద్దె నర్సింలు, గద్దె పోచయ్య, గడ్డం బాలనర్సియ్యా, దాసరం సురేష్, మానేపల్లి రాము, కుశం బిక్షపతి, కొల్చేమే వెంకటేష్, కుమ్మరి రమేష్, కొల్చేమే దుర్గేష్, సీకేర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎస్ కె తాజుద్దీన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డు కూన్య తండా లో పట్టణ అధ్యక్షులు ఎస్.కె తాజుద్దీన్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదల కోసం పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందువలనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేస్తూ,అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా,పంటల భీమా పథకాలను,రైతన్నలు అందుకుంటున్నారని.రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఓయూలో ముగిసిన ఆచార్య బిరుదు రాజు రామారావు సాహితీ సమాలోచన జాతీయ సదస్సు

సికింద్రాబాద్, సాక్ష్యం, ఏప్రిల్ 11

ఆనాటి మా సాహితీ సామ్రాజ్యానికి రారాజు బిరుదురాజు రామరాజు అని శ్రీ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు వ్యాఖ్యానించారు.








ఆయన ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఆచార్య బిరుదురాజు రామరాజు సాహితీ సమాలోచన జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి విశిష్ట అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ అధ్యక్షత వహించారు.ఆచార్య బిరుదురాజు రామరాజు సాహితీ వ్యక్తిత్వాన్ని తమ పరిశోధన పత్రాలలో నిక్షిప్తం చేసిన 30 మంది పత్ర సమర్పకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ గేయ రచయిత డా. సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ జానపద సాహిత్య సముద్రాన్ని మేథోమథనం చేసిన కృషీవలుడు బిరుదురాజు రామరాజు అని అన్నారు. ఈ సమాజంలో తమ యశస్సును త్యాగం చేసింది ఒకరు శిల్పులనీ, మరొకరు జానపద కవులనీ అన్నారు. తమ కళా సంపదని సమాజపరం చేసిన మహోన్నత వ్యక్తిత్వాలను పరిశోధించిన గొప్ప పరిశోధకుడు బిరుదురాజు రామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. కాశీం మాట్లాడుతూ అధ్యయనం, బోధన, పరిశోధన అనే మూడింటిని సమపాళ్లలో సమన్వయం చేసుకొని పనిచేసే వారే నిజమైన ఆచార్యులనీ, అటువంటి పద్ధతులను పాటించే బిరుదురాజు రామరాజు ఇంతటి స్థాయిలో నిలబడ్డారని అన్నారు. నిజమైన పరిశోధకులను సమాజం ఈ వంద సంవత్సరాలే కాదు వెయ్యి సంవత్సరాలైనా గుర్తు చేసుకుంటుందని అన్నారు. సదస్సుకు కన్వీనర్ గా వ్యవహరించిన డా. ఎస్. రఘు సదస్సు నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షులు డాక్టర్ ఏలె విజయలక్ష్మి, ఇతర విశ్వవిద్యాలయాల తెలుగుశాఖ అధ్యాపకులు, పరిశోధకులు, నిజాం కాలేజీ, శ్రీరామ చంద్ర కాలేజీ, ఏవి కాలేజీ విద్యార్థులు, సాహితీ ప్రియులు, బిరుదురాజు రామరాజు అభిమానులు పాల్గొన్నారు.

# నాచారం ఎర్రగుంటలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం ఏప్రిల్ 11: జ్యోతిబా పూలె జయంతి పురస్కరించుకొని ఎర్రకుంట లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడల్లమల్లికార్జున్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో తుంగతిరుపతి, జంగం అశోక్,గద్ద క్రాంతి, నక్కనగేష్, వాసు, శంకర్, మహేష్,రాకేష్, రాజు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పూలే జయంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ ఆదేశాల మేరకు బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం లో మహాత్మా జ్యోతి బా పూలే గారి జయంతి ఘనంగా నిర్వహించారు. సందర్భముగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బహుజన ఉద్యోగ సంఘాల నాయకులు , లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ పాల్గొన్నారు , అలాగే విశిష్ట అతిథి గా బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త పాల్గొన్నారు, అలాగే లంబాడీల ఐక్య వేదిక నియోజక వర్గ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్ బానోత్. ఈ సందర్భముగా రమేష్ నాయక్ గూగులోత్ పాల్గొని ఈ రోజు శూద్ర సమాజం కు చదువుకునే హక్కు కేవలం పూలే గారి చలవే అన్నిట్లేయా చేసారు, ఇవ్వాళ బీసీ లకు రిజర్వేషన్ లు స్వతంత్ర భారతం లో 45 సంవత్సరాల కల్పించకుండా కాలయాపన చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలియ చేసారు రిజర్వేషన్ ఇచిన కూడా వారి జనాభా దామాష ప్రకారం రాకుండా ఇందిరా సహాని జడ్జిమెంట్ ఒప్పించిన ఘనత ఈ మనువాదులదే అని తెలియ చేసారు, అలాగే ఇప్పటికీ బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ లు ఇవ్వకుండా వారి అభివృద్ధి నీ అడ్డుకుంటున్నది మనువాదులు అని తెలియ చేసారు, ఇవ్వాళ కుల గణన జరగాల్సిన అవసరం ఉంది కానీ ఇప్పటికీ గత 90 సంవత్సరాలుగా బీసీ ల కుల గణన జరగడం లేదు అని దుయ్య బట్టారు, మొన్న శ్రీ రామ నవమి రోజు గౌడ కుల మహిళలను రానివ్వక్ పోవడం జరిగింది అట్టి విషయాన్ని బీసీ లు గుర్తించాలి అని కోరారు అలాగే ఖమ్మం లో కూడా ఒక లంబాడీ కుటుంబాన్ని పూజ లో కూర్చొనీయకుండా బ్రాహ్మణులు అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఇంకా ఇవి భవిష్యత్ లో మనం మేల్కొనకపోతే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది అని హెచ్చరించారు అలాగే జనక సువార్త గారు మాట్లాడుతూ ఇవ్వాళ భారత దేశం లో ప్రతి మహిళ చదువుకోవడానికి కరణం పూలే దంపతుల త్యాగమే అని గుర్తు చేశారు, భారత దేశ మహిళా సమాజం ప్రతి రోజు పూజించాల్సిన మన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు, చట్ట సభలలో మహిళ రిజర్వేషన్ లో వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేసారు. అలాగే నరసింహులపేట బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రాజేందర్ భూక్యా పాల్గొన్నారు లంబాడీల ఐక్య వేదిక మండల సమన్వయ కర్త గూగులోతు దేవేందర్ నాయక్ , మండల ఇంచార్జి జాదవ్ దేవేందర్ నాయక్, బంజారా నాయకులు వినోద్ నాయక్, ప్రభాకర్ నాయక్, నెహ్రూ నాయక్, నాగరాజు నాయక్ లు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పట్ల కొందరికి అవగాహన లేదు

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా

శేరిలింగంపల్లి, సాక్ష్యం: జర్నలిస్టుల సమస్యల పట్ల అవగాహన లెనోళ్లు,ఏనాడు యూనియన్ ఆఫీస్ మెట్లు ఎక్కనోళ్లు, యూనియన్ లో సభ్యత్వమే లెనోళ్లు,జిల్లా మహాసభలకు రానోళ్లు నేడు మన టీయూడబ్ల్యూజే యూనియన్ నుండి రాజీనామా చేసి వేరే యూనియన్ లో చేరుతున్నట్లు ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష,కార్యదర్శులు ఎం డి సలీమ్ పాషా,మేకల సత్యనారాయణ,శేరిలింగంపల్లి అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ లు పేర్కొన్నారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు యూనియన్ క్రియాశీల వ్యవహారలతో సంబంధం లేని వారు మా యూనియన్ పెరు వాడుకోవడం సరికాదని విమర్శించారు. ఇంతవరకు మన యూనియన్ లో ఏ మీటింగ్ కు రానోళ్లు,మరో యూనియన్ లో జర్నలిస్టుల కోసం ఏమో చేస్తామని ప్రకటించటం వింతగా ఉందని అన్నారు.యూనియన్ అంటే అసలు అవగాహన లెనోళ్లు,మహాసభలు అంటే తెలువనోళ్లు,అధికార మార్పిడి ఎజెండాగా మహాసభలు అని ప్రకటనలు చేసిన వారికి, మరీ ఏ మహాసభలు ఎక్కడ జరిగిన ఎం మార్పిడి జరుగతదో తెలుసుకుంటే బాగుంటుందని హితవు పలికారు.మా యూనియన్ లో నిర్వహించే ఒక మండలం, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సదస్సులు,సభలకు వచ్చేంత మంది కూడా ఆ జిల్లా మీటింగ్ కు రాకున్నా రాజకీయ పార్టీల మాదిరిగా పదింతలు ఎక్కువ చేసి ప్రచారం చేయడం శోచనీయం అని అన్నారు.పాపం జిల్లాలోని ఆయా మండలాల జర్నలిస్టులకు రకరకాలుగా వత్తిడి తెచ్చి,భయపెట్టిన వారు ఆశించిన వారు రాకపోవడంతో ఎటు పాలు పోనీ పరిస్థితి దాపురించిందన్నారు..ఎవరు ఎవరి యూనియన్ లో ఎవరిని



ఆహ్వానించారో తెలియని తికమక పరిస్థితి ఆ సమావేశంలో దాపురించింది.టీయూడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ లో సదరు జర్నలిస్టులకు సభ్యత్వమే లేదని పేర్కొన్నారు..మా యూనియన్ కు చెందిన ఒక 5 మంది మాత్రమే మా వాట్సాప్ గ్రూపు నుండి లెఫ్ట్ అయ్యారని దానికి వందరెట్లు ఎక్కువ చేసి ప్రచారం చేస్తున్నారన్నారు..దయచేసి అబద్ధపు ప్రచారం మానుకోవాలని,ఒక వేళ పోయినోళ్లు అంత గొప్ప నేతలు అయితే ముందే యూనియన్ నుండి బహిష్కరించే వాళ్ళం అని,మా యూనియన్ గురుంచి మాట్లాడే స్థాయి వాళ్ళది కాదన్నారు.

జర్నలిస్టుల యూనియన్ అంటేనే టీయూడబ్ల్యూజే -ఐజేయూ.

దేశంలో అయిన ఉమ్మడి ఏపీ లో అయిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో అయిన జర్నలిస్టుల గురుంచి పోరాటాలు చేసే,సంక్షేమాలు అందించే, ప్రతి ఒక్క జర్నలిస్టుల బాగోగులు చూసుకునే సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయూ మాత్రమే అని ప్రతి ఒక్కరికి తెలుసని సలీమ్,సత్యనారాయణలు,విజయ్ కుమార్ లు అన్నారు..నాటి నుండి నేటి వరకు విలువలతో కూడిన సంఘం అనేక విజయాలు సాధించిందన్నారు..అక్రిడేషన్ కార్డుల నుండి మొదలుకొని ఇతర అన్ని రకాల ప్రయోజనాలు యూనియన్ పోరాటాల వల్లనే సాధ్యం అయ్యిందని, రాష్ట్రంలో మెజార్టీ వర్కింగ్ జర్నలిస్టులు మా యూనియన్ లోనే ఉండటం గర్వకారణంగా ఉందన్నారు.జిల్లాలోని జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫైసిల్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ ల సహకారంతో అకాడమీ తరుపున శిక్షణా తరగతులు, యూనియన్ తరువున ఆరోగ్య శిబిరాలు,క్రీడా పోటీలు నిర్వహించాటానికి కృషి చేస్తున్నాం అని తెలిపారు.యూనియన్ తరుపున జిల్లాలోని జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించటం జరిగిందని,మరిన్ని కార్యక్రమాలను అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు.యూనియన్ నుండి ఒకరిద్దరు పోయినంత మాత్రాన నష్టం లేదని,జర్నలిస్టులు అంతా మా పక్షంగానే ఉన్నారన్నారు.

# 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): గడచిన ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసిలో 2వేలకోట్లు పన్ను వసూళ్లు జరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశిరచుకున్నామని కమిషనర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్‌లో రూ.2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించాం. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయింది. దాని వల్ల ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరగొచ్చన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా..

## కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

## మహమ్మద్ గౌస్‌ను పరామర్శించిన కొమ్మూరి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్: ఇటీవలే అనారోగ్యం కారణంగా హార్ట్ సర్జరీ చేయించుకున్న తర్వాత జనగామ లో ఆయన నివాసంలో శుక్రవారం రోజున కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మమ్మల్ని నమ్ముకుని మా వెన్నంటి ఉన్న కార్యకర్తలకు ఎపుడు అండగా ఉంటామని తెలిపారు....



ప్రభుత్వం తరుపున సహాయసహకారాలు అందేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి , ఎఎంసి చైర్మన్ బనుక శివరాజ్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, చెంచారపు కరుణాకర్ రెడ్డి, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, మైనార్టీ నాయకులు అర్షద్ రహమాన్,అజారుద్దీన్, మచ్చ ప్రవీణ్,ముజ్జు, భూష పర్వతాలు, గౌస్, 10వ వార్డు నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

## రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన

చెన్నై,ఏప్రిల్11(సాక్ష్యం): మరోమారు తమిళనాట అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదరింది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్‌ఆమలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి. వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు



ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ- చేయనున్నట్టు- చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డిఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటు-చేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మిడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

# దేవుళ్లను కించపర్చేలా రవి, సుధీర్‌ల స్కిట్

## హిందూ సంఘాల హెచ్చరికలు

హైదరాబాద్,ఏప్రిల్11(సాక్ష్యం): బుల్లితెర నటులు యాంకర్ రవి, సుడిగాలి సుధీర్ చేసిన స్కిట్ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ఓ టీవీ షో సందర్భంగా వారు చేసిన స్కిట్‌పై హిందూ సంఘాల ప్రతినిధులు భగ్గుమన్నారు. హిందూ దేవుళ్లను అపహాస్యం చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. హిందువుల మనోభావాలను రవి, సుధీర్ దెబ్బ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందూ సంఘం నేత కేవశరెడ్డి.. యాంకర్ రవికి ఫోన్ చేసిన మాట్లాడిన ఆడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దేవుడి పేరితో డ్రామాలు చేయడం తగదంటూ రవిని ఆయన హెచ్చరించారు. దేవుళ్లను కించపరుస్తూ స్కిట్‌లు చేయడం ప్రతి ఒక్కరికీ ఫ్యాషన్ అయిపోయిందంటూ మండిపడ్డారు. అయితే హిందూ దేవుళ్లను తామేక్కడా కించపరచలేదని యాంకర్ రవి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి సినిమాకు సంబంధించిన సీన్లనే తాము రిక్రియేట్ చేసినట్లు చెప్పారు.కొత్తగా తాము చేసిందేమీ లేదన్నారు. స్కిట్ సమయంలో అక్కడున్న వారంతా చెప్పులు, షూలు తీసి మరీ చిత్రీకరించామని యాంకర్ రవి చెప్పుకొచ్చారు. అయినా కేశవరెడ్డి మాత్రం మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దంటూ ఘాటుగా హెచ్చరించారు.